మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 188 | 05 శుక్రవారం, జూన్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు


## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

- కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు - ఆస్తి, ప్రాణనష్టంపై అందని వివరాలు
- రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు
- అమీర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ క్రమబద్దీకరణ

**హైదరాబాద్,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)**

హైదరాబాద్ అమీర్‌పేటలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ – 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

వివరాలు 2లో

## ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్

**జగిత్యాల,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్ర ప్రజానికంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. వానకాలం పంట సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతున్నా గాని ప్రభుత్వానికి ముందస్తు కార్యచరణ ప్రణాళికను ఇంకా తయారు చేసుకోలేదని వెల్లడించారు.





## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- వర్షాభావంపై సన్నద్ధం చేయండి
- వ్యవసాయాధికారులకు మంత్రి తుమ్మల సూచన

2 లో

## సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి

- మానవ అక్రమ రవాణాను నిరోధించేలా చర్యలు
- సుప్రీంకోర్టు పలు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)**

పిల్లల అక్రమ రవాణా నిరోధానికి సంబంధించిన కేసులో విచారణ చేపడుతున్న సుప్రీంకోర్టు.. సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి సారించింది.

## ఇండియా కూటమికి బీటలు

- 8వతేదీ ఇండీ కూటమిని బహిష్కరించిన డిఎంకె
- హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల

2

## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

- నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు- రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం - సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)**

మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు.



వివరాలు 2లో


## పర్యావరణ పరిరక్షణకు సైకిల్ వినియోగం

- ప్రజలకు చంద్రబాబు విజ్ఞప్తి

**అమరావతి,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)**

జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగించాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

వివరాలు 2లో







- ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ పరిశీలన
- త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

2 లో

## పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?

- మీటింగ్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి
- ఇంకా సెంటిమెంట్ రాజకీయాలతో మోసం చేస్తే ఊరుకోరు
- బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు

**హైదరాబాద్,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)**



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఆయన మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుందని రాంచందర్ రావు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు.

వివరాలు 2లో




## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

- ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం
- అఖిలపక్ష భేటీలో కమిటీ చైర్మన్ కేశవరావు

2 లో

# మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

మొదటిపేజీ తరువాయి

ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.÷ూను వచ్చాక ఏసీబీ ట్రాప్ అయిన్గ ÷ల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్లు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు.÷-రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెలించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

# పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సెంటిమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆగ్రహించారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో..? బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు..? అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు..? అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడిగారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదని.. సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని రాంచందర్ రావు ప్రశ్నించారు. ఈ సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని చెప్పారు. దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. పవన్ కల్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారని రాంచందర్ రావు ఆగ్రహించారు. ఏపీలో బీఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా..? అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంటులో తమ పార్టీ మద్దతు ప్రకటించిందని అన్నారు. సుష్మా స్వరాజ్ బేషరతుగా మద్దతు ఇస్తేనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు.

కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది..? అని రాంచందర్ రావు ప్రశ్నించారు. 12 ఏళ్ల నుంచి నీళ్ల మీద ఒక పాలసీ కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివకుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు. ముమ్ముందు బిజెపి తెలంగాణలో కీలకంగా మారుతుందన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై మరోమారు ప్రకాశ్ రాజ్ సెటైర్లు

## - ఘాటుగా తిప్పికొట్టిన నిర్మాత బండ్ల గణెశ్

హైదరాబాద్,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అంశంలో నటుడు ప్రకాశ్ రాజ్, నిర్మాత బండ్ల గణెళిశ్ మధ్య సోషల్ మీడియా ఎక్స్‌లో వార్ నడుస్తోంది. తెలంగాణలో జనసేన పోటీ చేస్తుందంటూ పవన్ చేసిన వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ సెటైర్ వేస్తే.. ప్రకాశ్ రాజ్‌కు బండ్ల గణెళిశ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో జనసేన పోటీపై ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రకాశ్ రాజ్.. పవన్‌ను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'మీరొస్తామంటే మేమొద్దంటామా.. రండి దొర. సింగిల్‌గా వస్తున్నారా.. పొత్తుతో వస్తున్నారా చెప్పి రండి' అని ప్రకాశ్ రాజ్ పోస్ట్ చేశారు. ప్రకాశ్‌రాజ్ పోస్ట్‌కు బండ్ల గణెళిశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రతి దాంట్లో ఎందుకు వేలు పెడతావంటూ ప్రశ్నించారు. 'అసలు నువ్వెవరు.. తమిళోడివా? తెలుగోడివా? కన్నడిగుడివా? ప్రతి విషయంలో జడ్జిమెంట్ ఇవ్వడానికి నువ్వేమైనా ప్రధానివా. అందరి విషయాల్లో దూరి హీరోలా ఫీలవ్వకు. ముందు నీ అడ్రస్ నువ్వు తెలుసుకో. తర్వాత ప్రపంచాన్ని మార్చే ప్రయత్నం చేయ్' అంటూ ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి బండ్ల గణెళిశ్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రకాశ్ రాజ్, బండ్ల గణెళిశ్ మధ్య సోషల్ మీడియా ఎక్స్ వేదికగా జరుగుతున్న వార్.. చర్చనీయాంశంగా మారింది.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)

వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఖాళీ స్థలాల్లో ఎ÷-లాంటేషన్ లేదా లీజు ద్వారా ఆదాయం సమీకరణ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఫెర్టిలైజర్ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు కురిపించిందని చెప్పారు. తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్ అమలుకు తెలంగాణను పైలట్ రాష్ట్రంగా ఎంపిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యాప్ సమర్థ అమలుకు రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సేవలు అందించాలని వారికి మంత్రి పొంగులేటి సూచించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ ప్రక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

# కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

మొదటిపేజీ తరువాయి

నారాయణపేట,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)

మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు. ÷ూష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను గురువారం పరిశీలించారు. ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీదర్, చీఫ్ ఇంజనీరు. ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు.

# అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి

అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు వేగంగా వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భవనంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా కొనసాగాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందనే విషయంపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా అమీర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమీర్‌పేట- ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

# ఇండియా కూటమికి బీటలు

మొదటిపేజీ తరువాయ్యూఢిల్లీ,జూన్4 (నేషనలిస్ట్ వాయిస్)

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది. జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం-ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే - కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమికి డీఎంకే భారీ షాక్ ఇచ్చినట్లు అయింది.

# పర్యావరణ పరిరక్షణకు సైకిల్ వినియోగం

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం విశాఖపట్నంలో జరిగే ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైకిల్‌పై వెళ్లనున్నారు. పర్యావరణ హితమైన సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు, పార్టీ నేతలతోపాటు ప్రభుత్వంలో పని చేసే వారంతా శుక్రవారం సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆయన ఏమన్నారంటే.. 'రేపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు? ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. అందులో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ -సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన

## జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి కొత్తగూడెం,జూన్4(నేషనలిస్ట్ వాయిస్):

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6వ తేదీ నుండి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయబడుతోందని తెలిపారు. గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేసే సమర్థవంతమైన వేదికలని అన్నారు. విద్య వైద్యం గ్రామీణాభివృద్ధి పర్యావరణ పరిరక్షణ పారిశుద్ధ్యం వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఎరువులు పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తడి చెత్త పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రతి కుటుంబం అలవరుచుకోవాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు డిజిటల్ విద్య మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రైతులు గ్రామస్థులు పంట పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి గ్రామంలోని విద్యుత్ అదనపు లైన్లు అంతర్గత రహదారుల నిర్మాణం తాగునీటికి ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామారావు, డి ఆర్ డిఓ విద్యా చందన, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిచిత్రం సూపర్ హిట్

## మద్దెల శివకుమార్

భద్రాద్రి కొత్తగూడెం,జూన్4(నేషనలిస్ట్ వాయిస్):




రామ్ చరణ్ నటించిన పెద్ద చిత్రం సూపర్ హిట్ అయిందని ఈ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్ది చిత్రంలో అద్భుతమైన ఎమోషన్స్, కమర్షియల్ వాల్యూస్ తో పాటు సామాజిక సందేశం ప్రతి ఒక్కరిలో దేశభక్తి నిరతిని మరి ముఖ్యంగా యువతలో స్ఫూర్తిని కలగజేసే చిత్రమని ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని చూడాలని ఆచార్య డాక్టర్ మద్దెల విజ్ఞప్తి చేశారు. పెద్ది చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ కొట్టినందుకు మైటీ మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ నుండి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సంఘ రాష్ట్ర నాయకులు అపరబాలు అల్లి శంకర్, చిత్రపురి సొసైటీ వెల్ఫేర్ కార్యదర్శి సినీ నటులు తాండూర్ ధనరాజ్, ప్రముఖ సంగీత దర్శకులు అపర ఇళయరాజా మారపాక కృష్ణస్వామి, నిరంతర సామాజిక సేవ దురంధరులు ఆదర్శ ఫౌండేషన్ అధినేత కుసుమ భోగరాజ్, గుండా రమేష్, పి.సురేందర్, గుగులోత్ కృష్ణ, బోడ గణేష్, వాసం రామకృష్ణ, డాక్టర్ తమ్మల్ల జోసెఫ్ రవి, సుంద్రు రఘునాథ్, బొమ్మెర అశోక్, మచ్చ పృథ్వీరాజ్, సాయికుమార్ తదితరులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# పుణ్య దంపతులు దేవినేని వెంకటరమణప్రణీత గార్ల విగ్రహాలకు ఘన నివాళులు

అంబారపేట జూన్ -04 (నేషనలిస్ట్ వాయిస్)

అంబారుపేటలో 27వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో స్వర్గీయ దేవినేని వెంకటరమణ గారి 27వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారితో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుణ్య దంపతులు స్వర్గీయ దేవినేని వెంకటరమణప్రణీత గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేవినేని వెంకటరమణ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని నాయకులు స్మరించుకున్నారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు, కూటమి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవినేని వెంకటరమణ గారి సేవలను కొనియాడారు. వారి ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు.





# బిజెపి గురించి మాట్లాడే అర్హత సాంబశివరావుకి లేదు

### -పొత్తు లేకుండా గెలిచే సత్తా కూనంనేనికి ఉందా..?-విలేకరుల సమావేశంలో బిజెపి అధ్యక్షులు బైరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం,జూన్4(నేషనలిస్ట్ వాయిస్):

పొత్తు లేకుండా గెలిచే సత్తా కూనంనేనికి ఉందా..? అని బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బిజెపి గురించి మాట్లాడే అర్హత సాంబశివరావుకి లేదని పేర్కొన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం సీటు కోసం పార్టీని తాకట్టు పెట్టిన వ్యక్తి బీజేపీ గురించి మాట్లా డడం సిగ్గుచేటు అన్నారు. దమ్ముంటే రాజీనామా చేసి పోటీకి రావాలని సాంబశివరావుకు సవాల్ విసిరారు. కమ్యూనిస్టు రాష్ట్రాలు కనుమరుగై బిజెపి జెండాలు ఎగిరాయని అన్నారు. కమ్యూ నిస్టులకు రాజకీయ సన్యాసం ప్రజలు ఎప్పుడో ఇచ్చారని ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రెండు సార్లు బూర్జువా పార్టీల అండతో ఎమ్మెల్యే అయిన సాంబశివరావుకు భారతీయ జనతా పార్టీ గురించి మాట్లాడే స్థాయి లేదని తీవ్రంగా విమర్శించారు. మొదటిసారి కొత్తగూడెం నియోజకవర్గంలో మహా కూటమి మద్దతుతో కేవలం 1500 ఓట్ల మెజారిటీతో కూనంనేని గెలిచారని, అనంతరం 2014లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఐదో స్థానానికి పడిపోయారని అదే కమ్యూనిస్టులు బలమని ఎద్దేవా చేశారు. రెండేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కమ్యూనిస్టు పార్టీ నైతికతను పక్కనపెట్టి ఓటుకు వెయ్యి నుంచి 1500 ఇచ్చి విజయం సాధించారని విమర్శించారు. ఎమ్మెల్యే కూనంనేనికి ధైర్యం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి చేయాలని అదే భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు పోటీ చేస్తారని ఆయనపై గెలవగలరా అని ప్రశ్నించారు. జలగం వెంకట్రావు బిజెపి అభ్యర్థిగా ఓడిపోతే తాము రాజకీయ సన్యాసం చేస్తామని సవాల్ విసిరారు. కొత్తగూడెం కార్పొరేషన్ లో ఎన్నికల్లో కాంగ్రెస్ పై విమర్శలు చేస్తూ ప్రచారం చేసి మళ్ళీ అదే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మేయర్ పదవిని దక్కించుకున్న సిపిఐ పార్టీ నేతలు నియోజకవర్గంలో శాంతిభద్రత మంటగలుపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం గత ఎమ్మెల్యేల హయాంలో



కోట్లాది రూపాయలు కేటాయించారని తిరిగి భగీరథ పైప్లైన్ కోసం ప్రభుత్వం రోడ్లు తవ్వుతూ ఆగమాగం చేస్తున్నారని ఆరోపించారు. కొత్త లైన్ లంటూ కమిషన్ కోసమే పనులు చేస్తు న్నారని తీవ్రస్థాయిలో విమర్శిం చారు. కార్పొరేటర్లకు ఎటువంటి గౌరవం లేదని చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు సైతం ఎమ్మెల్యేనే చూసుకుంటున్నారని వ్యాఖ్యా నించారు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ పట్టుమని పది ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేసే స్థాయిలేని కమ్యూనిస్టు పార్టీ బిజెపిని విమర్శించడమా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపా ధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోడియం బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, పైడిపాటి రవీందర్, బిజెపి మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి, పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్, చుంచుపల్లి మండల అధ్య క్షులు బలగం శ్రీధర్, జిల్లా కార్యాలయ కార్య దర్శి దురిశెట్టి కుమార్, జిల్లా కార్యదర్శి తుంపూరి శివ, సీనియర్ నాయకులు గుము లాపురం సత్య నారాయణ, మీడియా కన్వీనర్ రామారావు, జిల్లా నాయ కులు, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సరియైన అనుమతులు లేకుండా ఇసుక మట్టి తరలింపు చేస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ కె హరిత..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం గన్నారం మాండవ, ఆరెగూడ మరియు అనుకొడ గ్రామాలలో గల చెరువులను సందర్శించి పరిశీలించారు.నజ్రుల్ నగర్ విలేజ్ నెం.12 గ్రామ పరిధిలో మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను తనిఖీ చేశారు. తనిఖీలో సంబంధిత వ్యక్తుల వద్ద ఎలాంటి అనుమతులు లేదా సంబంధిత పత్రాలు లేవని గుర్తించడంతో ఆ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎవరైనా అక్రమంగా మట్టి లేదా ఇసుకను తరలించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మట్టి లేదా ఇసుక రవాణా చేపట్టే ముందు సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులు పొందిన తరువాత మాత్రమే తరలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ మధుకర్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపీగుంటలో టీడీపీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమీక్షా సమావేశం

### - రాబోయే ఎన్నికలు, పార్టీ బలోపేతమే లక్ష్యం: టీడీపీ నాయకులు

### - జూన్ 12 నుండి కొత్త పింఛన్ల నమోదుకు సన్నద్ధం

టి. నరసాపురం, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలం ఏపీగుంట గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఏపీగుంట గ్రామ పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ రమేష్ వర్మ ఆధ్వర్యంలో, టీడీపీ రాష్ట్ర నాయకులు కాల్నిడి రాంబాబు నివాసం వద్ద ఈ సమావేశం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులు సాధనల బూసిబాబు, కాల్నిడి వెంకటరత్నం, కాల్నిడి రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాల్నిడి వాసు, క్లస్టర్ ఇంచార్జ్ బచ్చల వెంకటేశ్వరరావు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో చర్చించిన ముఖ్యమైన అంశాలు ప్రకారం...

ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో సమర్థులైన బూత్ లెవెల్ ఏజెంట్స్ ను వెంటనే నియమించాలని నిర్ణయించారు. ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియలో భాగంగా (ఓటర్ వెరిఫికేషన్) ను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని నాయకులు ఆదేశించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ఓటర్ లిస్టులో ఉన్న ఓటర్లు ఏ ఏ వార్డులలో ఉన్నారో సక్రమంగా సరిచూసుకోవాలని చర్చించారు.అలాగే కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పంపిణీ అర్హులైన లబ్ధిదారులందరికీ సక్రమంగా అందేలా చూడాలని పిలుపునిచ్చారు. తల్లి కి వందనం అన్నదాత సుఖీభవ (నవ నిధులు) పొందే లబ్ధిదారుల జాబితాలో ఎవరి పేర్లయినా సాంకేతిక



కారణాల వల్ల తొలగించబడి ఉంటే, వెంటనే అధికారులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా గట్టి కృషి చేయాలని తీర్మానించారు. జూన్ 12వ తేదీ నుండి ప్రారంభం కానున్న కొత్త పింఛన్ల కొరకు అర్హులైన లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కాల్నేడి వెంకట రత్నం, కాల్నేడి రాంబాబు, ఏపిగుంట గ్రామ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు సాధనాల బుసిబాబు, టీ నర్సాపురం మండల తెలుగు యువత అధ్యక్షులు కాల్నేడి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ టీడీపీ ప్రధాన కార్యదర్శి కంకిపాటి ఆంజనేయులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఇస్టిన వీరబాబు, బూత్ ఇంచార్జ్ లు సంక్రాంతి కిషోర్, ఇస్తిన వీరభద్రరావు పాల్గొన్నారు.అలాగే పోలవరం నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి లవంకుల శ్రీరంగం, లవంకుల శ్రీరంగవరప్రసాద్, బీరం శోభనాద్రి, కాల్నేడి కృష్ణారావు, కురసం రామచంద్ర రావు, కాకర్ల అప్పలరాజు, వంకాయలు త్రిమూర్తులు, తాటికొండ వెంకటేశ్వరరావు, కాల్నిడి నరేష్, పేరు బోయిన సత్యనారాయణ, సంక్రాంతి సతీష్, బీరం శివ నాగరాజు, కురసం సత్యనారాయణ మరియు పెద్ద

# ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహశీల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం, మొక్కజొన్నల దిగుమతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యంతో పాటు గోదాములకు వచ్చిన మొక్కజొన్నలను దిగుమతి చేసి నిల్వ చేయాలని నిర్వాహకులకు సూచించారు. హమాలీల వేతనల చెల్లింపులపై పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ తో మాట్లాడి సకాలంలో కూలి డబ్బులు చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్‌హెచ్-63 విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషితో మంచిర్యాల ప్రాంతానికి భారీ వరం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరంతర కృషి ఫలితంగా ఆర్మూర్--జగిత్యాల--మంచిర్యాల జాతీయ రహదారి (ఎన్‌హెచ్-63)ని నాలుగు లేన్లుగా విస్తరించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపుతూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మంచిర్యాల ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ ప్రాజెక్టుతో జిల్లా అభివృద్ధికి కీలకమైన ఈ రహదారి విస్తరణతో లక్షెట్టిపేట్, మంచిర్యాల, జైపూర్, చెన్నూర్ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందనుండగా ముఖ్యంగా సింగరేణి, ఎన్టీపీసీ, పారిశ్రామిక ప్రాంతాలకు సరకు రవాణా మరింత వేగవంతం కానుంది. గత కొంతకాలంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్‌లో, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి ఈ రహదారి విస్తరణ అవసరాన్ని తీసుకెళ్లారు. మంచిర్యాల ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్, పారిశ్రామిక అభివృద్ధి, ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టుకు ఆమోదం ఇవ్వాలని పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత మంచిర్యాల ప్రాంతం తెలంగాణలోని ప్రధాన పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాలతో మరింత మెరుగైన అనుసంధానాన్ని పొందనుంది. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలు సైతం తగ్గే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఎంపి వంశీకృష్ణ మాట్లాడుతూ, ఎన్‌హెచ్-63 విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించడం పట్ల హర్షం చేశారు. ఈ ప్రాజెక్టు జిల్లా అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని తెలిపారు. ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు తీసుకురావడానికి కృషి కొనసాగిస్తామన్నారు.

# ప్రజల సంక్షేమాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రభుత్వం చేపట్టిన గ్రామ, డివిజన్, వార్డు సభలలో భాగంగా గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి తిరుపతి, సర్పంచ్ రామ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజాపాలన - ప్రగతి ప్రణాళి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం జూన్ 4, 6, 8, 10 తేదీలలో ప్రత్యేక సభలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈసారి వర్షం తక్కువగా ఉన్నందున తదనుగుణంగా సాగు చేయగల పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని, ఆ దిశగా వ్యవసాయ, విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీకి సంబంధించి యాప్ లో నమోదు చేయబడిన రైతులు, పంట, సాగు వివరాలకు అనుగుణంగా విడతల వారీగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. ఒకే రకమైన పంట సాగు చేయడం వలన భూసారం తగ్గుతుందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, నానో యూరియా, డిఎపి, ప్రభుత్వం చేవీకరించబడిన విత్తనాలను మాత్రమే రైతులు వినియోగించాలని తెలిపారు. భూమి రకాన్ని బట్టి దాదాపు పత్తి పంట ఎకరానికి 14 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, రైతులకు మద్దతు ధర అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్న, సన్న కారు రైతులు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటల సాగుపై దృష్టి సారించాలని, పంట సాగుకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధి పొందాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదని, ఇలాగే కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతిరోజు తడి, పొడి చెత్తను సేకరించాలని, ఉపయోగపడే వ్యర్థాల ద్వారా కంపోస్టు చేసి రైతులకు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం, జనగణన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సమగ్ర సవరణ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జన గణన ప్రక్రియలో వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం వార్షిక ఫలితాలలో దాదాపు 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు కార్యాచరణతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వైద్యం, విద్య, మహిళా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల తహశీల్దార్ల దృష్టికి తీసుకురావచ్చని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజల కోసమే ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక సభలలో భాగంగా గురువారం చెన్నూరు మున్సిపల్ పరిధిలో చేపట్టిన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మండల పంచాయతీ అధికారి అజ్మత్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మండలంలోని అక్కపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఘన వ్యర్థాల నిర్వహణపై గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని, ఇంటి వద్దనే వ్యర్థాలను పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన గ్రామ వాతావరణాన్ని నెలకొల్పవచ్చని వివరించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పునర్వినియోగం, కంపోస్టింగ్ విధానాలపై సూచనలు చేశారు. స్వచ్ఛ గ్రామ్ -- సురక్షిత జలవాయు కార్యక్రమం లక్ష్యాలు, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు కోసం గ్రామస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. జల సంరక్షణ -- మన సంరక్షణ కార్యక్రమం కింద నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల సంరక్షణ, నీటి వినియోగంలో పొదుపు చర్యల ప్రాముఖ్యత, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలు, పట్టణాలు వర్షాకాల సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కాలువల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలతో పాటు పంటల వైవిధ్యీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, నీటి లభ్యత, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, లభించే ప్రయోజనాలు వివరించి అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన --ప్రగతి ప్రణాళిక వారాంత కార్యక్రమాల లక్ష్యాలు, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ప్రణాళికాబద్ధ అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. చల్లాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన పరిసరాలలో నిర్మించవలసిన భూగర్భ మరుగుదొడ్ల పనులకు సంబంధించి మార్కింగ్‌లు పూర్తి చేయించి పనులు ప్రారంభించి పనులను వేగవంతం చేయాలని సర్పంచ్, సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 6, 8 వార్డుల ప్రత్యేక వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్, సిఐ, వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వృథాను నివారించడం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఏఈఓలు, పోలీసు శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**మందమర్రి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

మండలంలోని పలు  ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి స్థానిక అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి రమేష్ రాథోడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని విద్యానగర్ - ఎంపిపిఎస్, కళ్యాణిఖని - ఎంపియుపిఎస్, కోటేశ్వరపల్లి - ఎంపియుపిఎస్, రామకృష్ణాపూర్ పట్టణం - ఎంపిపిఎస్, భగత్ సింగ్ నగర్ - ఎంపిపిఎస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులు భర్తీకి 2026 - 27 విద్యా సంవత్సరానికి గాను 18 నెలల తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్, తత్సమాన విద్యార్హత పూర్తి చేసి ఉండాలని, ఆయా పోస్టులకు ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, మార్క్స్ మెమో ఆధారంగా మెరిట్ తీసుకోవడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల లోపు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ లకు ఐదు సంవత్సరాలు ఎక్స్ సర్వీస్ మెన్ లకు మూడు సంవత్సరాలు, దివ్యాంగ అభ్యర్థులకు 10 సంవత్సరాలు సడలింపు కలదన్నారు. దరఖాస్తు చేసుకునే వారు స్థానికులై ఉండాలని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను జూన్ 4 నుండి జూన్ 8 వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయాలన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం గొర్లపల్లి, కొత్తపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, దస్నాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో, నీల్వాయి గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం తరలింపునకు అదనపు లారీలు సమకూర్చాలని తెలిపారు. కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం, భీమారం మండలం అర్కపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంను సందర్శించి కొనుగోలు, రవాణా ప్రక్రియలను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో తరలించబడిన ధాన్యాన్ని లారీల నుంచి త్వరితగతిన దిగుమతి వేగవంతం చేసి, లారీల నిల్వ సమయాన్ని తగ్గించాలని సూచించారు. అవసరమైన మేరకు లారీలను సమకూర్చే విధంగా గుత్తేదారులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో విజయవంతంగా ప్రజాపాలన కార్యక్రమం

**మందమర్రి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం గురువారం పట్టణంలో విజయవంతమైందని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని 1, 2, 3, 4, 5, 6 వార్డు లలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాపాలన ప్రగతి నివేదికతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా వర్షాకాల సన్నద్ధత చర్యలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాల సన్నద్ధత చర్యలో భాగంగా కాలువలు శుభ్రపరచడం, పూడిక తొలిగింపు, తాగునీటి సరఫరా నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఏమైనా సమస్యలు ఉంటే మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. పట్టణంలో వర్షాపు నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని, పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచడం జరుగుతుందన్నారు. రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు – 2026 అమలు చేయడం జరుగుతుందని వివరించారు. జల సంచాయ్ – జన భాగీ దారి కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు వాటిని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి వసంత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, మున్సిపల్ సిబ్బంది, ఆరు వార్డుల అధికారులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా పాలన కార్యక్రమం

**మందమర్రి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె రాజు లు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మూడో వార్డు ఎస్వీ టెంపుల్ ఏరియాలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి మున్సిపాలిటీ వార్డు అధికారి లింగయ్య, మెప్మా ఆర్పి లత తో కలిసి హాజరై, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పని చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాప్రాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జూన్ 4,6,8,10 తేదీలలో నాలుగు రోజులపాటు ప్రత్యేక సభలు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు పచ్చిక తేజ, ఎల్కటూరి రాజు, దేశమల్ల సిద్ధార్థ, సుందిళ్ల ప్రవీణ్, బండ రాకేష్, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ప్రత్యేక ఉపపాలన అధికారి డి చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24వ తేదీ వరకు ఇంటింటి గణన చేపట్టాలని, ఎన్యుపరేషన్ ఫారం నమోదు తర్వాత బూత్ స్థాయి అధికారులు వివరాలను పరిశీలించాలని, సరైన అర్హత గల ఓటర్ల ముసాయిదా జాబితా తయారుచేసి, నివేదికలు పరిశీలించి హేతుబద్ధీకరించిన ముసాయిదా జాబితాను 31 తేదీన ప్రచురించాలని తెలిపారు. జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించాలని, జూలై 31వ తేదీ నుండి సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలపై నిర్ణయం, ఫిర్యాదులు, అభ్యంతరాలు పరిష్కరించే దిశగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని కుటుంబానికి సంబంధించిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధి లోనికి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని తెలిపారు. మ్యాపింగ్, ఓటర్ల తొలగింపు ప్రక్రియలలో రాజకీయ పార్టీల నుండి నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, అర్హత గల ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా 2 ఆపైన ఓటరు గుర్తింపు కార్డులు కలిగి ఉన్నట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండాలని, విషయమై ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ కార్డులు కలిగి ఉన్నట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మరణించిన వారి వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో రాకూడదని, ఒకవేళ తుది జాబితాలో మరణించిన వారి వివరాలు వచ్చినట్లయితే సంబంధిత బూత్ స్థాయి అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణ, ఫారాల పూరింపు, జాబితా పరిశీలన, ఇతర అంశాలపై బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలచే నియమింపబడిన బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరింపు, 2002 ఓటర్ల జాబితాలో వివరాల పరిశీలన, చిరునామా మారినట్లయితే వివరాల నవీకరణ, ఎన్యుమరేషన్ ఫారం లో సవరణ ప్రక్రియలు సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాల వయసు వచ్చే ఓటర్లు ఇంటింటి గణన కార్యక్రమంలో ఫారం 6, డిక్లరేషన్ ఫారం పొంది దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం పూరించడంలో, ఓటర్ల వివరాలు వెతకడంలో ఓటర్లు టోల్ ఫ్రీ ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ 1950, ఆన్లైన్ లో ష్ట్రజూం://జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో, ఈసినేట్ యాప్ లో సంప్రదించవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సజావుగా సాగేలా, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని తెలిపారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము వద్ద నిరంతర భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈవీఎం రక్షణ దిశగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -డ్రగ్స్, నేర రహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం-మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

గంజాయి, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని బెల్లంపల్లి-2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్ నగర్ లో ప్రజా అవగాహన కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై, ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం, భవిష్యత్తు, విద్య, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు కుటుంబానికి, సమాజానికి భారంగా మారే ప్రమాదం ఉందని వివరించారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఆన్లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, నకిలీ పెట్టుబడి పథకాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాలు, ఫేక్ లింకులు, డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ లు, పాస్ వర్డు ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దన్నారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు, గృహ హింస, సైబర్ వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న ప్రత్యేక చర్యలు, అందుబాటులో ఉన్న సేవల గురించి వివరించారు. మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగం, సైబర్ మోసాలు లేదా మహిళలపై జరిగే నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. డ్రగ్స్ రహిత, నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ప్రజల సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో బెల్లంపల్లి-2 టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు, యువత, మహిళలు, కమ్యూనిటీ సభ్యులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?

### మీటింగ్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి

### ఇంకా సెంటిమెంట్ రాజకీయాలతో మోసం చేస్తే ఊరుకోరు

### బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు

**హైదరాబాద్,జూన్4 నేషనలిస్ట్ వాయిస్:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఆయన మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుందని రాంచందర్ రావు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆగ్రహించారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో..? బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు..? అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు..? అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడిగారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదని.. సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని రాంచందర్ రావు ప్రశ్నించారు. ఈ సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని చెప్పారు. దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. పవన్ కళ్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారని రాంచందర్ రావు ఆగ్రహించారు. ఏపీలో బీఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా..? అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంటులో తమ పార్టీ మద్దతు ప్రకటించిందని అన్నారు. సుష్మా స్వరాజ్ బేషరతుగా మద్దతు ఇస్తేనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది..? అని రాంచందర్ రావు ప్రశ్నించారు. 12 ఏళ్ల నుంచి నీళ్ల మీద ఒక పాలసీ కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివకుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు. ముమ్ముందు బిజెపి తెలంగాణలో కీలకంగా మారుతుందన్నారు.



## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్

**ఆదిలాబాద్,జూన్4 నేషనలిస్ట్ వాయిస్:**

ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది . ఎయిర్ పోర్టుకు 1580 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధమైన రాష్ట్ర సర్కార్ ప్రతిపాదన లేఖను రక్షణ శాఖ జాయింట్ సెక్రెటరీ మహంతికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లేఖ పట్ల సానుకూలత తెలిపింది కేంద్రం. రక్షణ శాఖ చెందిన 400 ఎకరాలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే1580 ఎకరాలు కలిపి1980 ఎకరాల్లో ఎయిర్ ఫోర్స్ స్టేషన్, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సానుకూలంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. కేంద్రం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై సానుకూలంగా ఉన్న ప్రధాని మోడీ, సీఎం రేవంత్ కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.



## హైదరాబాద్ సహా పలుప్రాంతాల్లో చిరుజల్లులు

### చల్లబడ్డ నగర వాతావరణం

**హైదరాబాద్ ,జూన్4 నేషనలిస్ట్ వాయిస్:**

జూన్ నెల వచ్చినా ఎండలు మండిపోతున్నాయి... రుతుపవనాల రాక ఆలస్యమవ్వడంతో మరి కొన్ని రోజులు ఎండ తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే.. గురువారం ఉదయం నుండి ఎండ దంచికొట్టినప్పటికీ మధ్యాహ్నం అయ్యేసరికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఒక్కసారిగా మబ్బులు కమ్మేసి చిరుజల్లులు కురిశాయి. ఈ దెబ్బతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గిపోయి నగరం చల్లబడింది. వర్షం కురిసే సమయంలో రోడ్ల మీద ఉన్న వాహనదారులు చిరుజల్లులతో రిలీఫ్ అయ్యారు. అప్పటిదాకా ఎండలో ట్రాఫిక్ జామ్ లో విసిగిపోయిన జనం ఒక్కసారిగా కురిసిన చిరుజల్లులతో ఉపశమనం పొందారు. కరీంనగర్ జిల్లాలో కూడా వాతావరణం ఒక్కసారిగా మారిపోయి వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు తిమ్మాపూర్, మనుకొండూరు, శంకరపట్నం, జమ్మికుంట, హుజురాబాద్ మండలాల్లో ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురవగా... మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుండి విపరీతమైన ఎండ వేడితో అల్లాడిన జనం వర్షంతో ఉపశమనం పొందామని అంటున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని పలు గ్రామాల్లో వర్షం కురిసింది. నిజాంపేట మండల కేంద్రంలోని ఓ ఇంటిపై పిడుగు పడింది. అయితే.. పిడుగు పడిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.



# యువత భవిష్యత్తుతో, సింగరేణి కార్మికులతో రాజకీయాలు చేస్తే సహించం

### కేటీఆర్ వ్యాఖ్యలపై ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేషనలిస్ట్ వాయిస్):**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సింగరేణి కార్మికులను, తెలంగాణ యువతను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలని యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తే సహించమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం ప్రకటనలో స్పష్టం చేశారు. కేటీఆర్ వంటి నాయకుల మాటలు నమ్మి, యువత తమ భవిష్యత్తును ప్రమాదంలో పడవేసుకోవద్దని సూచించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన మొదటి ఏడాదిలోనే సుమారు 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేసి, పారదర్శకంగా నియామకాలు చేపట్టిందన్నారు. యువతకు ఉపాధి నైపుణ్యాభివృద్ధికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అదేవిధంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించాల్సింది పోయి, బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో అపోహాలు సృష్టిస్తూ, యువతను తప్పుదారిని పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. యువతను రెచ్చగొట్టి, రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. తెలంగాణ యువత అభివృద్ధి, ఉద్యోగ కల్పన రాష్ట్ర పురోగతే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువత వాస్తవాలు గుర్తించి, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సింగరేణి ప్రస్తుతం ఉన్న పరిస్థితికి గత పదేళ్లు అధికారంలో బిఆర్ఎస్ పాలనే కారణమని ఆరోపించారు. రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండటంతో పాటు కేంద్రంలో పదిమంది ఎంపీలు ఉన్నప్పటికీ పార్లమెంట్లో సింగరేణి కొరకు గళం విప్పలేదని విమర్శించారు.

## పిచ్చి మొక్కలతో నిండిన రైతు వేదిక... నిర్వహణపై ప్రశ్నలు

### తాళం కూడా లేని పట్వారిగూడెం క్లస్టర్ రైతు వేదిక

### క్లస్టర్ ఇంచార్జ్ నిర్లక్ష్యంపై సర్పంచ్ ఆగ్రహం

**దమ్మపేట, జూన్ 4, నేషనలిస్ట్ వాయిస్.**

రైతుల సమావేశాలు, వ్యవసాయ అవగాహన కార్యక్రమాల కోసం నిర్మించిన రైతు వేదికలు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. దమ్మపేట మండలంలోని పట్వారిగూడెం క్లస్టర్ రైతు వేదిక పరిస్థితి దీనికి నిదర్శనంగా మారింది. రైతులకు ఉపయోగపడాల్సిన ఈ భవనం ప్రస్తుతం పిచ్చి మొక్కలతో నిండిపోయి, నిర్వహణ లేక వెలవెలబోతున్న దృశ్యాలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.రైతు వేదిక ఆవరణ మొత్తం కలుపు మొక్కలతో కప్పుకుపోయి ఉండటంతో భవనం వినియోగానికి అనువుగా లేకుండా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. రైతులు సమావేశాలకు రావాలన్నా, వ్యవసాయ శాఖ అధికారులు కార్యక్రమాలు నిర్వహించాలన్నా కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు.అంతేకాకుండా రైతు వేదికకు తాళం కూడా లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రభుత్వ ఆస్తి అయిన భవనం భద్రత పూర్తిగా గాలికొదిలేయబడిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎవరైనా లోనికి ప్రవేశించే అవకాశం ఉండటంతో పాటు, భవనంలోని సామగ్రి భద్రతపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ రైతు వేదికను పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ నిర్లక్ష్య ధోరణి వల్లే రైతు వేదిక ఈ దుస్థితికి చేరుకుందని మండిపడ్డారు. రైతులకు ఉపయోగపడాల్సిన కేంద్రం ఇలా పాడుబడిపోవడం బాధాకరమని, వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.రైతు వేదికల నిర్మాణానికి ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తుంటే, వాటి నిర్వహణలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం సరికాదని రైతులు అభిప్రాయపడుతున్నారు. రైతు వేదికను వెంటనే శుభ్రపరిచి, తగిన భద్రతా చర్యలు తీసుకుని, రైతుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు.“రైతుల కోసం నిర్మించిన వేదికలు పిచ్చి మొక్కల నిలయాలుగా మారకూడదు. బాధ్యులపై చర్యలు తీసుకుని రైతు వేదికలను మళ్లీ రైతుల సేవలోకి తీసుకురావాలి” అని గ్రామస్తులు కోరుతున్నారు.





## పీఎం స్వానిది : వీధి వ్యాపారులకు అండగా ‘పీఎం

### నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం

### పీఎం స్వానిది : వీధి వ్యాపారులకు అండగా ‘పీఎం స్వనిధి’.. ప్రధాని మోదీ

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ జోన్ 4**

ఏమన్నారంటే..పోషిస్తున్న వీధి వ్యాపారులకు ‘పీఎం స్వనిధి’ ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి పథకం ఒక పెద్ద వరంగా మారింది. ఎలాంటి గ్యారెంటీ లేకుండా రుణాలు అందించడమే కాకుండా, ఈ పథకం డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తూ, సామాజిక భద్రతను పెంచుతూ వారి జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం స్వనిధి పథకం దేశంలోని చిరు వ్యాపారులకు ఒక వరంగా మారింది. ఈ పథకం ద్వారా చిన్న వ్యాపారులు ఎలాంటి రుణం లేకుండా రుణాలు పొందుతూ తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. 2020లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 1.12 కోట్లకు పైగా ప్రభుత్వం రుణాలు అందించింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లోని 75 లక్షల కంటే ఎక్కువ మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారు. ఇప్పటివరకు 17,800 కోట్ల రూపాయల కంటే ఎక్కువ రుణాలను ఈ పథకం కింద అందజేశారు. ఈ పథకానికి వస్తున్న ఆధరణ చూసి ఈ పథకాన్ని మరో నాలుగేళ్ల పాటు అంటే 2030 వరకు పొడగించారు.పీఎం స్వనిధి పథకం చిరు వ్యాపారులను డిజిటల్ ప్రపంచంతో విజయవంతంగా అనుసంధానించింది. దేశ వ్యాప్తంగా సుమారు 55 లక్షల కంటే ఎక్కువ మంది లబ్ధిదారులను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో చేర్చారు. వీరంతా కలిసి దాదాపు 8.96 లక్షల కోట్ల రూపాయల విలువైన 841 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలను నిర్వహించారు. డిజిటల్ క్యాష్‌బ్యాక్ ప్రోత్సాహకాలు, వడ్డీ సబ్సిడీల ద్వారా లబ్ధిదారులకు దాదాపు 800 కోట్ల రూపాయలు లభించాయి.

**పథకం ముఖ్య విశేషాలు**

వర్కింగ్ క్యాపిటల్ లోన్: మూడు దశల్లో ఎలాంటి గ్యారెంటీ లేకుండా రూ. 15,000, 25,000, 50,000 వరకు రుణాలు అందిస్తారు.యూపీఐ-లింక్డ్ రూపే క్రెడిట్ కార్డ్: రెండవ దశ రుణాన్ని విజయవంతంగా చెల్లించిన వ్యాపారులు రూ. 30,000 పరిమితి గల రూపే క్రెడిట్ కార్డ్‌కు అందజేస్తారు.స్వనిధి సే సమృద్ధి : లబ్ధిదారులు, వారి కుటుంబాల సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం 8 ఎంపిక చేసిన కేంద్ర సంక్షేమ పథకాలతో వీరిని అనుసంధానిస్తారు.నైపుణ్యాభివృద్ధి: వ్యాపారులకు ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతతో పాటు ఆహార భద్రత, పరిశుభ్రతపై శిక్షణ ఇస్తారు.సామాజిక సమతుల్యత, ఆర్థిక వృద్ధి 2023,





2025 లలో నిర్వహించిన స్వతంత్ర ప్రభావ అంచనా అధ్యయనాల ప్రకారం, ఈ పథకం ద్వారా లబ్ధిదారుల వార్షిక ఆదాయంలో సగటున 20 శాతం పెరిగింది. అంతేకాకుండా, ఈ పథకాన్ని వినియోగించుకునే వారి సంఖ్య కూడా పెరిగింది. అయితే ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే లబ్ధిదారులలో దాదాపు 46 శాతం మంది మహిళలు ఉండటం విశేషం. అలాగే, సుమారు 70 శాతం మంది లబ్ధిదారులు సమాజంలో వెనుకబడిన వర్గాలకు చెందినవారే కావడంతో ఈ పథకం అందరికీ సమాన అవకాశాలను కల్పిస్తోందని స్పష్టమవుతోంది.మొత్తంగా ఒకప్పుడు తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు వీధి వ్యాపారులుగా, ఆర్థిక సాయం అందక ఇబ్బందులు పడగా.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి పీఎం స్వనిధి ద్వారా స్వయం ఉపాధి, స్వావలంబన, స్వాభిమానంతో భారతదేశ ఆర్థిక వృద్ధిలో భాగస్వాములుగా మారుతున్నారు. ఇంది దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది.అయితే ఈ ‘పీఎం స్వనిధి’ పథకం ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఉన్న వీధి వ్యాపారుల జీవితాల్లో ఈ పథకం తీసుకువచ్చిన మార్పులను ఆయన ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. ఎలాంటి గ్యారెంటీ లేని రుణాలు అందిచడంతో ఈ పథకం చిన్న వ్యాపారుల అభివృద్ధికి ఎంతగానో తోల్పడిందని పేర్కొన్నారు. పీఎం స్వనిధి అనేది నమ్మకం, గౌరవం, సాధికారతతో కూడిన పథకమని ఆయన చెప్పుకొచ్చారు.

## పర్యావరణ పరిరక్షణకు సైకిల్ వినియోగం

### ప్రజలకు చంద్రబాబు విజ్ఞప్తి

**అమరావతి,జూన్4 నేషనలిస్ట్ వాయిస్:**



జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగించాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగే ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైకిల్‌పై వెళ్లనున్నారు. పర్యావరణ హితమైన సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు, పార్టీ నేతలతోపాటు ప్రభుత్వంలో పని చేసే వారంతా శుక్రవారం సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆయన ఏమన్నారంటే.. ‘రేపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు? ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. అందులో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ -సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను’ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ట్రెక్కింగ్‌కు వెళ్లిన యువతి అదృశ్యం

### స్నేహితులను అరెస్ట్ చేసి విచారణ

**డెహ్రాడూన్,జూన్4 నేషనలిస్ట్ వాయిస్:**

స్నేహితులతో కలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఓ యువతి కనిపించకుండా పోయింది. 6 రోజులు గడుస్తున్నా ఆమె ఆచూకీ దొరకలేదు. పోలీసులు ఆమె స్నేహితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని నైనితాల్‌కు చెందిన బబితా పాండే అనే యువతి ఎంబీఏ చేస్తోంది. వారం రోజుల క్రితం ఆమె తన స్నేహితులు హర్మన్‌పాల్ సింగ్, హర్మన్ ప్రీత్ సింగ్‌లతో కలిసి టూర్‌కు వెళ్లింది. మే 25వ తేదీన వారు హర్సిల్, గంగోత్రితో పాటు చుట్టుపక్కల ఉన్న పర్యాటక ప్రదేశాల్లో తిరిగారు. ముగ్గురూ మే 28వ తేదీన రైతాల్ గ్రామానికి వెళ్లారు. ఆ రోజు అక్కడే ఉన్నారు. మరుసటి రోజు రైతాల్ నుంచి దయారా బుగ్యాల్‌కు ట్రెక్కింగ్ మొదలెట్టారు. ఆ రాత్రి గోయ్ బేస్ క్యాంప్‌లో బస చేశారు. అర్ధరాత్రి నుంచి బబిత కనిపించకుండాపోయింది. బబిత స్నేహితులు ఆమె కోసం వెతికారు. ఆమె ఎక్కడా కనిపించకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆర్మీ, ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, పోలీస్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు చెందిన 150 మంది ఆమె కోసం వెతుకుతున్నారు.

## 5, 6, 7 తేదీల్లో హైటెక్స్ లో చేనేత వస్త్ర ప్రదర్శన

**హైదరాబాద్,జూన్4 నేషనలిస్ట్ వాయిస్:**

అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిన పోచంపల్లి ’ఇక్కత్’ వస్త్ర ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఈనెల 5,6,7 తేదీల్లో ప్రత్యేక వస్త్ర ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. పోచంపల్లి చేనేత కళాకారుల జీవన ప్రమాణాల మెరుగుపరిచే లక్ష్యంతో జూన్ 5, 6, 7 తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్ లో ’థ్రెడ్ పోచంపల్లి’ పేరిట వస్త్ర ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచేందుకు ఏర్పాటు చేసే ఈ ఎగ్జిబిషన్ లో దాదాపు 100 పైగా స్టాల్స్, మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల ద్వారా కూడా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.

# రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఐటీసీ వద్ద ఉన్న తెలంగాణ అటవీశాఖ పార్కు వినోదానిక అసాంఘిక కార్యక్రమాలకు నిలయమా?

రెండు కోట్లతో ఏర్పాటు చేసిన ఈ అటవీశాఖ పార్కు మేధావులు ఒకసారి దర్శించండి

అధికారులు ఉంటారు వ్యక్తికి 20 వెహికల్ 20 రూపాయల డబ్బులు వసూలు చేస్తున్నారు

జంటగా లోపలికి వెళ్లిన కుటుంబ సభ్యులతో కలిసి లోపలికి వెళితే కనిపించే పరిస్థితులు అవమానకరం

అధికారులకు పోలీస్ యంత్రాంగానికి తెలిసి ఉండి జరుగుతుందా లేక తెలియక జరుగుతుందా

ఎంతో ఆదర్శంగా రెండు కోట్ల తో ఆదర్శనీయంగా ఉంటుందని నిర్మాణం చేస్తే జరిగే తతంగం ఇదా

పార్కు చూడడానికి వెళ్లిన వినోద పర్యాటకుల అలజడి ఆవేదన

కుందన్ పెల్లి ఐటీసీ సమీపంగా ఏర్పాటుచేసిన అటవీ శాఖ పార్కుపై ప్రత్యేక ఫోకస్

**గోదావరిఖని జూన్ 4 నేషనలిస్ట్ వాయిస్**

రామగుండం నియోజకవర్గం పరిధిలో కుందన పల్లిఐటీసీ పక్కన ఉన్న చిన్న గుట్టలపై ఎంతో ఆదర్శంగా అటవీశాఖ రెండు కోట్ల రూపాయలతో చక్కటి వాతావరణంలో వినోద పర్యాటకులు పిల్లలు వృద్దులు జంటలు సాయంకాల వేళ పిల్లలకు సెలవులు ఉన్న సమయంలో పర్యటించి ఎంతో ఆనందాన్ని ఉత్సాహాన్ని పొందుతారని ఉద్దేశంతో నిర్మాణం చేశారు దీనికి ప్రధానంగా ఒక మెయిన్ గేట్ ఆ మెయిన్ గేట్ పక్కకి సెక్యూరిటీ అధికారుల ఆఫీస్ ఈ పార్కులోకి వెళ్లాలంటే ఒక వ్యక్తికి 20 రూపాయలు అలాగే ఒక వాహనానికి పార్కింగ్ చేస్తే 20 రూపాయల ఫీజు తీసుకుంటున్నారు ఇది ప్రారంభం నుండి జరుగుతుంది ఏ లక్ష్యం తోటైతే ఈ సిద్ధాంతం తోటైతే ఈ పార్కును నిర్మాణం చేసి అన్ని రకాలుగా పార్కుకు వన్నెతెచ్చేలా ఏర్పాటు చేసి అటవీశాఖ ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తుంది కానీ ఇక్కడ జరిగే తతంగం ఒక్కసారి పత్రిక భాషలో రాయని విధంగా కొనసాగుతుంది సెక్యూరిటీ వారికి అందులో ఉండే అధికారులకు తెలిసి ఉండి జరుగుతుందా లేక నిర్లక్ష్యమా అనేటువంటి ఆవేదనను ఆ పార్కులోకి వెళ్లి చూసి వస్తున్నటువంటి వినోద పర్యాటకులు ఆవేదనతో వ్యక్తం చేస్తున్నారు పార్క్ లోకి వెళితే బీరు సీసాలు బ్రాండ్ పవ్వులు ఇంకా అశ్లీలతకు సంబంధించిన రకరకాల వస్తువులు కండ్లకు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నాయి ఎవరైనా కుటుంబ సభ్యులతో దంపతులుగా కలిసి పిల్లాపాపలతో పార్కులోకి వెళ్లి ఆనందపడతాం అనే సంతోషంగా వెళితే అక్కడ భయానిక పరిస్థితులను చూసి లోపలికి వెళితే మాకేమీ ఆపదలు జరుగుతూ మేము ఎలాంటి సంఘటనలో ఇరుక్కుపోతము అని భయపడి తిరిగి వస్తున్న సంఘటనలు కోకోలలుగా జరుగుతున్నాయి అక్కడ ఉండే సిబ్బందిని ఆ వినోదక పర్యాటకులు కానీ ఇతరులు గాని అడుగుతే వారు



మాట్లాడే మాటలకు మీరు కంగు తింటూ తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అక్కడ వినోదాక పర్యాటకులు వచ్చిన వారు తెలుపుతున్నారు. ఈ పార్కు నిర్వహణపై సభ్యత అధికారులు గానీ పోలీస్ అధికారులు గానీ ఇతర సెక్యూరిటీ సిబ్బంది గానీ ఏ ఒక్కనాడు కూడా ఆకస్మిక తనిఖీలు చేసి అందులో అశ్లీలతకు అసభ్యకరమైన సంఘటనలకు పాల్పడుతున్న వారి పైన చర్యలు తీసుకోకపోవడమే ఈ అవినీతి అశ్లీలతకు కారణమంటూ వాపోతున్నారు రెండు కోట్ల రూపాయలతో పార్కు నిర్మాణం చేస్తున్నప్పుడు పక్కనే ఉండే రాజీవ్ రహదారి వెంట వెళుతున్న వాహనదారులు గాని బస్సులలో వెళ్లేవారు గానీ చాలా మంచి నిర్ణయం తీసుకుంటున్నారు చక్కటి వాతావరణము చుట్టుగుట్టలు అలాగే పక్కకి రైల్వే ట్రాక్ పక్కనే రైల్వే స్టేషన్ అటు చూస్తే బసంత్ నగర్ ఇటు చూస్తే ఎన్టిపిసి టవర్స్ కనిపిస్తా ఉంటే చాలా ఆనందపడ్డారు చాలా మంచి నిర్ణయం తీసుకుంటారని అటవీ శాఖను కొనియాడిన్ కానీ ఆ కొనియాడిన తీరు ఇప్పుడు అందులో జరుగుతున్న తీరు ఒకసారి పోల్చుకుంటే అవమానకరంగా చెప్పుకోవడానికి మాటలు రావడం లేదంటూ వినోద్ పర్యాటకులు ఆరోపిస్తూ అటు వెళ్లాలంటే జగ్గుతున్నారు భయపడుతున్నారు. ఎప్పుడైనా లోపలికి తెలియని వాళ్ళు వెళితే ఎంట్రన్స్ లోనే లోపలికి వెళ్లి చూసి వెంటనే తిరిగి వస్తున్న సంఘటనలు కోకోలుగా జరుగుతున్నవి ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు గానీ సమయతో పోలీసు అధికారులు గానీ స్పందించి అక్కడ జరుగుతున్నట్టు యొక్క అనైక్యత సంఘటనల పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు అలాగే పార్కుల వల్ల జరుగుతున్న నష్టాన్ని వెంటనే అరికట్టాలని యువత కోరుకుంటుంది

# జూన్ 19న తల్లికి వందనం నిధులు జమ

**విజయవాడ నేషనలిస్ట్ వాయిస్ జూన్ 4**

ఏపీ ప్రభుత్వం పాఠశాలలకు, ఇంటర్ కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం (ఖశ్రీశ్రీఅఎఱ ఖుఅఖుఖుఎ) డబ్బుల్ని ఈ ఏడాది కూడా విద్యా సంవత్సరం ప్రారంభంలో జమ చేయాల్సి ఉంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే అర్హుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించే కార్యక్రమం ఇంకా కొనసాగుతుండటంతో డబ్బుల జమ తేదీ మారింది. దీని వెనుక ఉన్న కారణాలను ఓసారి చూద్దాం..ఈసారి వేసవి సెలవుల తర్వాత కొత్త విద్యా సంవత్సరం జూన్ 12న ప్రారంభం కాబోతోంది. అదే రోజు తల్లికి వందనం నిధుల్ని తల్లుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే స్కూళ్ల నుంచి సేకరించిన విద్యార్థుల డేటాను క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం సచివాలయాలకు పంపారు. ఎక్కడా అనర్హులకు చోటివ్వకుండా అర్హులకే ఈ నిధులు అందేలా చూడటానికి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన చేయిస్తోంది. ఇందుకోసం కఠిన మార్గదర్శకాలను కూడా ఇచ్చింది. దీంతో ఈ మార్గదర్శకాల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగుతోంది. తల్లికి వందనం పథకంలో దాదాపు 60 లక్షలకు పైగా లబ్దిదారులు ఉండటంతో వీరి డేటా పరిశీలన, ఖరారు ప్రక్రియ కాస్త ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ముందుగా అనుకున్న విధంగా ఈ నెల 12న తల్లికి వందనం నిధుల విడుదల ఉండదని తేలిపోయింది. ఇప్పుడు తాజాగా జూన్ 19న తల్లికి వందనం నిధుల్ని జమ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో మళ్లీ తేడా రాకుండా క్షేత్రస్థాయి నుంచి అర్హుల సమాచారం వచ్చి, జాబితా సిద్ధం అయ్యాక అధికారికంగా ప్రకటన చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన జూన్ 19న లేదా ఒక రోజు అటు, ఇటుగా నిధుల విడుదల ఖాయమే.




# రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక"

గ్రామ సభల్లో ప్రజా భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు

నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : రామగుండం పోలీస్ కమీషనరేట్ అధికారులు

**గోదావరిఖని జూన్ 04 నేషనలిస్ట్ వాయిస్**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు గురువారం రామగుండం పోలీస్ కమీషనరేట్‌లోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్ల పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు చెందిన గ్రామాలు, వార్డుల్లో నిర్వహించిన గ్రామ సభల్లో డీసీపీలు,ఏసీపీలు, సీఐలు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ,భద్రత, చట్టాలపై అవగాహన, సీసీ కెమెరాల ప్రాముఖ్యత,యువత మరియు ప్రజల సామాజిక బాధ్యతలకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు.

**"అరైవ్ అలైవ్" కార్యక్రమం కింద రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన**

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణనష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.

**షీ టీమ్ సేవలపై అవగాహన**

మహిళలు,బాలికల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్,సైబర్ వేధింపులు వంటి ఘటనలపై వెంటనే ఫిర్యాదు చేయాలని, షీ టీమ్ సేవలను నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.

**గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన**

మత్తు పదార్థాలు, డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయం,రవాణా, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాల నివారణపై అవగాహన ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్,నకిలీ వెబ్‌సైట్లు,ఓటీపీ మోసాలు,డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు,పాస్‌వర్డ్లు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

**ఇతర సామాజిక అంశాలపై అవగాహన**

సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించడం, బాల్య వివాహాల నివారణ,మహిళలు మరియు బాలల రక్షణ,ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ,ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని,




అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే సురక్షితమైన, నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ గ్రామ సభ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సవాలలో పాల్గొన్న సునీత రెడ్డి

**హత్నూర మే 4 నేషనలిస్ట్ వాయిస్:**

హత్నూర మండలం నర్సిపూర్ గ్రామ శివారులోని పెద్ద చెరువు కట్టమీద జరుగుతున్న నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలలో గురువారం నరసాపురం ఎమ్మెల్యే సునీత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయగా గ్రామ సర్పంచ్ ప్రమీల, ఉప సర్పంచ్ మహేందర్ నాయకులు శాలువతో ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భారత నాయకులు దేవేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి , మధుసూదన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు



# జమ్మికుంట ఆగ్మాంట్ గోల్డ్ లోన్ లో అతి తక్కువ వడ్డీ రేటు

**జమ్మికుంట, జూన్ 04, నేషనలిస్ట్ వాయిస్ :**

జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డు లోని ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న సంగీత్ మొబైల్స్ పై అంతస్తులో మంగళవారం అగ్మాంట్ గోల్డ్ లోన్ బ్రాంచ్ ను ప్రారంభించిన తెలంగాణ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చెట్ల కాశీనాథ్. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ, జమ్మికుంట ప్రజలకు అతి తక్కువ వడ్డీ రేటుతో, వేగవంతమైన, నమ్మకమైన గోల్డ్ లోన్ సేవలను అందించేందుకు ఆగ్మాంట్ గోల్డ్ లోన్ జమ్మికుంట బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కేవలం కొన్ని నిమిషాల్లోనే గోల్డ్ లోన్ మంజూరు చేయబడుతుందని అన్నారు. పారదర్శక సేవలు, సురక్షిత బంగారం, భద్రత, ఆకర్షనీయమైన వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నాయని వారు అన్నారు. జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆగ్మాంట్ గోల్డ్ లోన్ జమ్మికుంట బ్రాంచ్ కు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ సామ్యూల్ రాజ్ కర్నె, కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, మాజీ కౌన్సిలర్లు గాజుల భాస్కర్, పాతకాల రమేష్, క్లస్టర్ మేనేజర్ కోట రజనికర్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ భోగం రఘు, సివి జక్కు, విశ్వనాథ్, ఎలిగేటి రాజు తెలిపారు.



# రాష్ట్ర అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లిఖార్జునరావు

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 4 నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేపథ్యాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా చంద్రబాబు పాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులున్న సంక్షేమ పాలనకు, పోలవరం ప్రాజెక్టుకు, రాజధాని అమరావతి నిర్మాణానికి, రాష్ట్రంలో అద్వానంగా ఉన్న రహదారుల అభివృద్ధికి రూ కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారన్నారు. ధాన్యాన్ని తోలిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ములు జమ చేయటం వంటి కార్యక్రమాలను ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు నెలలో 15 రోజులు ప్రజల్లోనే ఉండేలా కార్యక్రమాలను రూపొందించుకుంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నారన్నారు.

# ప్రపంచంలోనే ప్రమాదకరమైన పక్షి ఇదే

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ జూన్ 4**

ఆస్ట్రేలియా, న్యూగినియా అడవుల్లో కనిపించే 'కాసోవరీ' ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన పక్షి. దీని కాలికి ఉండే 5 అంగుళాల పదునైన గోళ్లతో ఒక్క తన్నుతో మనిషిని గాయపరచగలదు. గంటకు 50 కి.మీ వేగంతో పరుగెత్తే ఈ పక్షి, ఏడు అడుగుల ఎత్తుకు ఎగరగలదు. చూడటానికి నిప్పుకోడిలా ఉండే కాసోవరీ, తన ఆవాసానికి ముప్పు వాటిల్లినప్పుడు మాత్రమే మనుషులపై దాడి చేస్తుంది.



# ఈనెల 8న అప్రెంటీస్ షిప్ మేళ

**హత్నూర మే 4 నేషనలిస్ట్ వాయిస్:**

ఈనెల 8న మండల కేంద్రమైన ఆత్నూరాలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ)లో అప్రెంటిస్ షిప్ మేళ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ వి .వి. సుబ్బలక్ష్మి తెలిపారు. ఐటిఐ కోసూరులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆన్ లైన్ వెబ్ సైట్ లో తమ పేర్లు నమోదు చేసుకొని ఒరిజినల్ ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో ఐటిఐ కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియం చేసుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు

# కారును వెనుక నుంచి ఢీ కొట్టిన బుల్లెట్ బైక్.....

నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి జాతీయ రహదారి 44 పై...

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ జూన్ 4**

నిజాంబాద్ జిల్లా హైదరాబాదు వైపు నుంచి అదిలాబాద్ వెళ్లే రోడ్డుపై కారును వెనుక నుంచి ఢీ కొట్టిన బుల్లెట్ బైక్..... బైకుపై ఉన్న గుర్తు తెలియని యువకులు రోడ్డుపై పడ్డ వెంటనే వెనుక నుంచి వచ్చిన భారీ వాహనం ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోని ఇద్దరు మృతి. సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు..... పోస్టుమార్టం నిమిత్తం మృతులను జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.



# ఎక్లాస్ పూర్ గ్రామంలో గ్రామసభ

సర్పంచ్ జూపాక సుజాత అధ్యక్షతన

**గోదావరిఖని జూన్ 04 నేషనలిస్ట్ వాయిస్**


ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎం.ఎల్.ఎ ఆదేశాల మేరకు ఈ రోజు ఎక్లాస్పూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ జూపాక మమత శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు మాట్లాడారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించబడింది. ఈ గ్రామసభకు ఎంపీడీవో ఎం పి ఓ, సి ఐ, ఎస్ ఐ విద్యుత్ శాఖ ఏ ఈ, మిషన్ భగీరథ ఏ ఈ ఇరిగేషన్ ఏ ఈ ఈ ఏ ఈ ఓ ఉప సర్పంచ్ గారు, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజలతో చర్చించి, వారి సమస్యలు మరియు సూచనలను స్వీకరించారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# గాంధీనగర్ వ్యక్తి మృతి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ హుస్నాబాద్**

హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామం కు చెందిన పోలు వెంకటేష్ తండ్రి కనకయ్య, వయసు:30 సంవత్సరాలు, కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తాడు. ఇట్టి వ్యక్తి కి భార్య ఇద్దరు ఆడ పిల్లలు ఒకరు పది సంవత్సరాల అమ్మాయి ఇంకొకరు పన్నెండు సంవత్సరాల అమ్మాయి మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి చెంది తేదీ 03-06-2026 రోజున పోరేటు గుళికలు మింగి ఎం జి ఎం హాస్పిటల్ వరంగల్ లో చికిత్స తీసుకుంటు మరణించినాడు



# వర్షానికి తడిసిన జొన్న పంటను పరిశీలించిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ జూన్ 04 నేషనలిస్ట్ వాయిస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలపరిధిలోని జమ్గి ( బి ) గ్రామంలో రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈరోజు కురిసిన అకాల వర్షాలకు జమ్గి (బి) గ్రామ పరిధిలో కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచిన సుమారు 50 లారీల జొన్న పంట పూర్తిగా తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఘటనాస్థలికి చేరుకొని తడిసిన జొన్న పంటను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.రైతులు నెలల తరబడి కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాల్సిన బాధ్యత ఉంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం, స్థానిక ఎమ్మెల్యే వైఫల్యం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో జొన్నలు పేరుకుపోయి చివరకు వర్షానికి తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు."రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని మండిపడ్డారు ఎన్నికల సమయంలో రైతుల కోసం పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు రైతులను గాలి కొదిలేశారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారని, రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన జొన్న పంటను వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.నష్టపోయిన రైతులకు ఎకరాకు ప్రత్యేక పరిహారం ప్రకటించాలి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న అన్ని జొన్నలను తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని భూపాల్ రెడ్డి గారు స్పష్టం చేశారు. రైతు కన్నీరు కాంగ్రెస్ ప్రభుత్వ పాపం... రైతు నష్టానికి బాధ్యత ఎవరిది..?మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారితో పాటు సర్పంచ్ మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంబాజీరావు, సాయ గౌడ్,దత్తు రావు, దర్జీ రమేష్ తదితరులు ఉన్నారు.



# శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జిఐఏ)లో ఎబోలా వైరస్ అనుమానిత కేసు కలకలం

**(హైదరాబాద్ నేషనలిస్ట్ వాయిస్ జూన్ 4)**

సుడాన్ దేశానికి చెందిన మహమ్మద్ అనే వ్యక్తి వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ చేరుకోగా, అతడికి గతంలో ఎబోలా సోకిన హిస్టరీ (చరిత్ర) ఉన్నట్లు విమానాశ్రయ స్క్రీనింగ్ అధికారులు గుర్తించారు.దీంతో విమానాశ్రయ వర్గాలతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఒక్కసారిగా అప్రమత్తమైంది.చికిత్స కోసం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చే క్రమంలో శంషాబాద్ విమానాశ్రయంలో దిగిన సదరు ప్రయాణికుడి మెడికల్ రికార్డులను, అంతర్జాతీయ ప్రయాణ నిబంధనల ప్రకారం హెల్త్ డెస్క్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లోనే అతనికి గతంలో ఎబోలా వైరస్ సోకినట్లు తేలడంతో, ముందుజాగ్రత్త చర్యగా విమానాశ్రయ అధికారులు తక్షణమే ప్రత్యేక ప్రోటోకాల్‌ను అమలు చేశారు.అధికారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా హుటాహుటిన అంబులెన్స్ ద్వారా సదరు సుడాన్ పౌరుడిని సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో ఇలాంటి అత్యవసర కేసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ (ప్రత్యేక) గదిలో అతడిని ఉంచి, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో ఉంచారు. ప్రస్తుతం అతడికి వైరస్ యాక్టివ్‌గా ఉందా లేదా అనేది నిర్ధారించడానికి అవసరమైన నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల కోసం పంపినట్లు తెలుస్తోంది.ఈ ఘటనతో హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. విదేశాల నుంచి, ముఖ్యంగా ఆఫ్రికన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కేవలం గత చరిత్ర (పాస్ట్ హిస్టరీ) ఆధారంగానే ముందుజాగ్రత్తగా ఐసోలేషన్‌కు తరలించామని, పరిస్థితి పూర్తిగా అధికారుల అదుపులోనే ఉందని ఆరోగ్య శాఖ వర్గాలు స్పష్టం చేశాయి.




# ఆముదాలవలస అభివృద్ధి, ఓటరు జాబితాపై అవగాహన సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆముదాలవలస నేషనలిస్ట్ వాయిస్ జూన్ 4**

నియోజకవర్గంలోని ఆమదాలవలస మండలంలో కొత్తరోడ్ జంక్షన్ వద్ద ఉన్న శాంతి కన్వెన్షన్ హాల్‌లో క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు మరియు బూత్ ఏజెంట్లతో ప్రత్యేక అవగాహన మరియు సమీక్షా సమావేశాన్ని ఆముదాలవలస గౌరవ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవికుమార్ గారు నిర్వహించారు.??ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాలు మరియు వార్డుల స్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయాలని, ప్రతి కార్యకర్త పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అదేవిధంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ా×=)పై బూత్ స్థాయి నాయకులకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు అయ్యేలా బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటరు జాబితా పకడ్బందీగా ఉండటం ఎన్నికల ప్రక్రియకు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు మరియు ఏజెంట్లు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్ళు...రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్ర బాబు ప్రభుత్వం...

## ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ... ఉమ్మడి మేనిఫెస్టో ప్రతుల దహనం.. వైసీపీ

**నేషనలిస్ట్ వాయిస్ జూన్ 4**



రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ వైసీపీ శ్రేణుల ఆగ్రహం వ్యక్తం చేశాయి. నంద్యాల పట్టణం సాయి బాబా నగర్ డా. వైఎస్సార్ సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ ఉమ్మడి మేనిఫెస్టో ప్రతులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎమెల్సీ ఇస్సాక్ బాష ఆద్వర్యంలో నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, శ్రీశైలం నియోజక వర్గ పరిశీలకుడు పి.పి మధుసూదన్, ఈసీఎస్ మెంబర్ కల్లూరి రామలింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు కార్యకర్తలు దహనం చేశారు. ముందుగా డా వైఎస్సార్ విగ్రహానికి వైసీపీ నేతలు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... 2సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, పేదల నడ్డి విరిచే విధంగా దేశంలోనే అత్యధికంగా ఆంధ్రరాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటాయని అందుకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సిగ్గుతో తలదించుకొనే పరిస్థితి వచ్చిందన్నారు. మహానేత పేదలపాలిటి పెన్నిదిగా నాడు అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని పేదల ఆరోగ్యానికి భరోసా లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి తప్ప కూటమి ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. ఎన్నికల సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు వైఎస్ జగన్ మోహన్రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలకు తోడుగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని రాష్ట్రంలో సంపద సృష్టించి ప్రజలకు సంక్షేమం అందిస్తామని చెప్పిన వాగ్దానాలు, హామీలు ఎక్కడికి పోయాయని ముఖ్యంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అనునిత్యం మీడియా సమావేశాలు పెట్టి రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడకపోగా కేవలం జగన్మోహన్రెడ్డి నామస్మరణ చేయడం తప్ప మరోకటి లేదని ఎద్దేవాచేశారు. వైసీపీ నాయకులపై కేసులు, దివంగత నేతల వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వసం చేయడం, శిలాఫలకాలను పలగులగొట్టడం చేశారే తప్ప ఈ రెండు సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అప్పుల్లో, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంలో, పేదల నడ్డి విరవడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ మాత్రమే చేశారని తీవ్రంగా విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదని భరోసా కల్పించలేదన్నారు. విద్యాశాఖ మంత్రి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను, విద్యాసామాగ్రిని సకాలంలో అందించ లేకపోయారన్నారు. ఏదోసాధిచాం అంటు ప్రగల్బాల్ పలుకుతూ సైకిల్ యాత్ర చేయమని పిలుపునిచ్చారు. గర్వంగా రోడ్లపైకి వచ్చి సైకిల్ యాత్ర చేయాలని పిలుపునిచ్చారని, మీ సైకిల్ ను ప్రజలు తుక్కు తుక్కు చేసేందుకు, పంచర్ చేసేందుకు ఎదురు చూస్తున్నారని విమర్శించారు. వంట గ్యాస్ ధరలు పెంచారని ఇళ్లలో వంట చేసుకొనేందుకు ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని, అయితే చంద్రబాబు నాయుడు మాత్రం గ్యాస్ స్టవ్ వెలిగించకుండా వంట చేయడం ఎలాగో చెప్పాలని ఎద్దేవా చేశారు. ఇది ఎంతో హస్యాస్పదంగా ఉందన్నారు. చెప్పి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పేదలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ...రెండు సంవత్సరాలలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఇది దుర్దినంగా భావిస్తున్నామన్నారు. ప్రజలంటే కూటమి ప్రభుత్వానికి విశ్వాసం లేదని విమర్శించారు. ప్రజలు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాల కంటే ఎక్కువగా కూటమి పార్టీ ఇస్తుందని నమ్మి ఓట్లేసి అధికారం ఇచ్చారని, నేడు ఆ హామీలను నెరవేర్చలేదని, ప్రజలు తాము మోసపోయామని, తప్పు చేశామని ఎంతో భాదపడుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారి, దాదాపు 4లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల వైపు పయనింపజేస్తున్నారని విమర్శించారు. అమరావతి నిర్మించలేదని, పోలవరం ప్రాజెక్ట్ ఊసేలేదని విమర్శించారు. కేవలం భజన పత్రికల్లో భజన తప్ప ఏమి లేదని, ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర వ్యవసాయ విభాగం కార్యదర్శి రత్నబాబు చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ మాబున్నీ సా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు విజయశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మహేశ్వరరెడ్డి, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టి.వి రమణ, జిల్లా కార్యదర్శులు శివనాగిరెడ్డి, దేవనగర్ బాష నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి, నంద్యాల లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, బొల్లెద్దుల రవికుమార్, హుసేనమ్మ, మాజీ కౌన్సిలర్ లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారిపై దౌర్జన్యానికి దిగిన కాంగ్రెస్ నాయకుడు

బూతు మాటలతో రెచ్చిపోయిన వైనం - తప్ప తాగి అనుచరులతో హంగామా
ఫిర్యాదులు ఇప్పిస్తామంటూ బెదిరింపులు - నా ప్రభుత్వం నా ఇష్టం అంటూ బెదిరింపులు
సదరు నాయకుని తీరుపై అధిష్టానం సీరియస్

**జమ్మికుంట, జూన్ 04, నేషనలిస్ట్ వాయిస్ :**




అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు రాత్రివేళ తప్ప తాగి, తన అనుచర వర్గంతో కలిసి జమ్మికుంట మున్సిపాలిటీ అధికారిపై ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ, గొడవకు దిగడమే కాకుండా నీపై తప్పుడు ఫిర్యాదులు ఇప్పించి ఉద్యోగం ఊడేలా చేస్తానని బెదిరింపులకు పాల్పడిన సంఘటన జమ్మికుంట పట్టణంలో గత మూడు రోజుల క్రితం జరిగింది. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మికుంట పట్టణానికి చెందిన ఒక కాంగ్రెస్ పార్టీ నాయకుడు మున్సిపల్ అధికారి పై సందర్భం లేకుండా గొడవకు దిగిన కారణంగా పోలీసు కేసు నమోదైన సంఘటన జమ్మికుంట పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పట్టణ అభివృద్ధిలో భాగంగా వీణవంక రోడ్డు, జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయం సమీపంలో జరుగుతున్న క్లాక్ టవర్ నిర్మాణం పనుల్లో పర్యవేక్షణ చేస్తూ ఉన్న మున్సిపల్ అధికారి పై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి తాగిన మత్తులో ఇష్టం వచ్చినట్లు అధికారిపై గొడవకు దిగాడు. నాకు తెలవకుండా పనులు ఎలా చేస్తారంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. నా ప్రభుత్వం నా ఇష్టం... కౌన్సిల్లో నాదే పెత్తనం, నన్ను కలవకుండా పనులు ఎలా చేస్తావంటూ రాత్రి వేళలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసి ఓటమిపాలైన ఇద్దరు అనుచరులతో వచ్చి నానా హంగామా సృష్టించిన విషయం పట్టణంలో దావనముల వ్యాపించింది. ఇదే అధికారిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు గతంలో పలుమార్లు గొడవకు దిగినట్లు కూడా చర్చ కొనసాగుతుంది. గొడవ జరుగుతున్న సందర్భంలో పలువురు కౌన్సిలర్లు అక్కడికి చేరుకొని గొడవను సద్దుమణిగేలా చేసేందుకు ప్రయత్నించినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మద్యం మత్తులో ఉండి ఎవరిని కూడా ఖాతరు చేయకుండా మరింత రెచ్చిపోయినట్లు తెలిసింది. ఇక్కడ గమ్మత్తైన విషయం ఏంటంటే అధికారిని బెదిరిస్తూ... నా అనుచరులతో నీ మీద దాడి చేయించి.. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే సదరు అధికారి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అధికారీ అని తెలవకపోవడం అతని బెదిరింపులకు పరాకాష్ట అయ్యింది. పట్టణంలో బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేసే నైజం ఉన్న నాయకుడు ఈ అధికారిని బెదిరిస్తే డబ్బులు వసూలు చేయవచ్చనే ఉద్దేశంతోనే, కావాలని కొత్తగా ఉద్యోగంలో చేరిన ఈ అధికారిని ఎంపిక చేసుకున్నట్లు పట్టణంలో జోరుగా చర్చ కొనసాగుతుంది. ఇదిలా ఉండగా గొడవ జరుగుతున్నంతసేపు ఓ అజ్ఞాత వ్యక్తి ఈ విషయాన్ని సెల్ఫోన్లో రికార్డు చేసినట్లు తెలిసింది. ఒకవేళ ఆ వీడియో కనుక బయటపడి వైరల్ అయితే అకారణంగా గొడవకు దిగిన ఆ నాయకుని తీరు బహిర్గతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సంఘటన జరిగిన అనంతరం మున్సిపల్ ఉద్యోగి మనోవేదనకు గురై, కంటతడి పెట్టినట్లు తెలియవచ్చింది. మర్నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నాయకుడు తీరుపై ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు అయినట్లు తెలిసింది. అయితే అధికారి ఫిర్యాదు చేసేందుకు టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లగా.. అక్కడ ఉన్న హుజురాబాద్ ఏసీపీ మాధవి పూర్తి వివరాలను సేకరించే సందర్భంలో, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కౌన్సిలర్లు స్టేషన్కు వెళ్లి అధికారి చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ అధికారి కేసును ఉపసంహరించుకోలేదని తెలిసింది. ఈ సందర్భంలో ఏసీపీ మాధవి కల్పించుకొని కాంగ్రెస్ నాయకులకు క్లాస్ ఇచ్చినట్లు తెలిసింది. సమయం కాని సమయంలో పని పూర్తి కావాలని ఉద్దేశంతో రాత్రివేళ పనుల పర్యవేక్షిస్తున్న అధికారిపై కాంగ్రెస్ నాయకుడు గొడవకు దిగిన విషయాన్ని సీరియస్ గా తీసుకున్నట్లు తెలిసింది. మీ పార్టీకి చెందిన నాయకున్ని ఎందుకు గొడవకు దిగావని ఎవరైనా అడిగారా అని, విధులు సక్రమంగా నిర్వహిస్తున్న అధికారులపై గొడవలకు దిగితే, ఇతర అధికారులు ఇక్కడ పనిచేసేందుకు ఇష్టపడరని ఎసిపి కాంగ్రెస్ నాయకులకు హితబోధ చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మున్సిపల్ అధికారిపై గొడవకు దిగిన విషయాన్ని అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు తెలియ వచ్చింది. దీంతో అధిష్టానం సదర నాయకుడు తీరుపై సీరియస్గా ఉన్నట్లు ప్రచారం నెలకొంది. ఈ నాయకుడు ఇప్పటికే పలు వివాదాల్లో తలదూర్చుతూ కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నాడని, అదే పార్టీకి చెందిన కొందరు నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులకు వివరించినట్లు తెలిసింది.

**ఆ నాయకుని తీరు అంతే**

పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గతంలో అతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. కొద్ది నెలల క్రితం తప్ప తాగి అర్ధరాత్రి తన అనుచరులతో కిరాణం షాప్ కు వెళ్లి సిగరెట్ ఇవ్వమంటూ గొడవకు దిగి, వృద్ధులను తీవ్రంగా కొట్టిన వీడియో వైరల్ అయింది. అంతేకాకుండా ఇతనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు కాగా, పలువురి జోక్యంతో ఆ కేసు రాజీ అయ్యింది. ఇలాంటి కేసులు అతనిపై కోకొల్లలుగా ఉన్నాయంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అన్నపురెడ్డిపల్లిలో విషపూరిత 'ఎక్స్‌పైరీ' వ్యాపారం

సామాన్యుల ఆరోగ్యంతో చెలగాటం..
పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు
పేద గిరిజనులే లక్ష్యంగా గడువు
ముగిసిన ఆహార పదార్థాల విక్రయాలు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 4, నేషనలిస్ట్ వాయిస్.**




అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) ఆహార పదార్థాల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా గడువు ముగిసిన వస్తువులను విక్రయిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అవగాహన తక్కువగా ఉన్న పేద గిరిజనులు, చిన్నారులు, రోజువారీ కూలీలు ఈ మోసపూరిత వ్యాపారానికి బలవుతున్నారని ఆరోపిస్తున్నారు.స్థానికంగా విక్రయిస్తున్న పలు రకాల బిస్కెట్లు, చాక్లెట్లు, పానీయాలు, స్నాక్స్ తదితర ఆహార పదార్థాల ప్యాకెట్లను పరిశీలిస్తే వాటి వినియోగ గడువు ఇప్పటికే ముగిసినట్లు స్పష్టంగా కనిపిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో గడువు ముగిసిన సరుకులను తక్కువ ధరలకు విక్రయించడం, మరికొన్ని సందర్భాల్లో ప్యాకెట్లపై ఉన్న వివరాలను మార్పులు చేసి వినియోగదారులను మోసం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంవైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం గడువు ముగిసిన ఆహార పదార్థాల వినియోగం వల్ల వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జీర్ణ సంబంధిత సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారిపై దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.ప్రత్యేకించి వేసవి కాలంలో నిల్వ కాలం ముగిసిన ఆహార పదార్థాలు బ్యాక్టీరియా, ఫంగస్ వంటి హానికర సూక్ష్మజీవులకు నిలయంగా మారే ప్రమాదం ఉందని, ఇటువంటి పదార్థాల వినియోగం ప్రాణాంతక పరిస్థితులకు కూడా దారితీయవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

**నిద్రమత్తులో ఫుడ్ సేఫ్టీ శాఖ?**

ఆహార భద్రతా చట్టాల ప్రకారం గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయం శిక్షార్హమైన నేరం. అయినప్పటికీ అన్నపురెడ్డిపల్లి మండలంలో ఇలాంటి ఘటనలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.క్రమం తప్పకుండా దుకాణాలను తనిఖీ చేసి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ వ్యవహారంపై అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

**పేద గిరిజన ప్రాంతాలే లక్ష్యమా?**

మండలంలోని గిరిజన తండాలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన తక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు గడువు ముగిసిన వస్తువులను విక్రయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్యాకెట్లపై ఉన్న తేదీలను పరిశీలించే అలవాటు లేకపోవడం, తక్కువ ధరలకు సరుకులు లభించడం వల్ల ప్రజలు తెలియకుండానే ప్రమాదకర ఆహార పదార్థాలను కొనుగోలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

**ప్రజల డిమాండ్**

గడువు ముగిసిన వస్తువుల విక్రయాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మండల పరిపాలన, ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణాలపై జరిమానాలు విధించాలని కోరుతున్నారు. అలాగే గడువు ముగిసిన సరుకులను స్వాధీనం చేసుకుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**వినియోగదారులకు సూచనలు**

ఆహార పదార్థాలు కొనుగోలు చేసే ముందు తయారీ తేదీ, గడువు తేదీ తప్పనిసరిగా పరిశీలించాలి.ప్యాకెట్‌పై వివరాలు స్పష్టంగా లేకపోతే ఆ వస్తువును కొనుగోలు చేయరాదు. అసాధారణ వాసన, రంగు లేదా రుచితో ఉన్న పదార్థాలను వినియోగించకూడదు.గడువు ముగిసిన వస్తువుల విక్రయం గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులదే అయినప్పటికీ, వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండి ఆహార పదార్థాల గడువు తేదీలను పరిశీలించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# సస్పెన్షన్‌లో ఉన్న అదనపు ఎస్పీకి ఏసీబీ షాక్..

## కోట్ల ఆస్తులతో అక్రమాస్తుల కేసు, సోదాల్లో సంచలన విషయాలు వెలుగులోకి

**హైదరాబాద్, జూన్ 4 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) చేపట్టిన కీలక దాడుల్లో మరో ఉన్నతాధికారి అక్రమాస్తుల కేసులో చిక్కుకున్నారు. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న తెలంగాణ అదనపు పోలీసు సూపరింటెండెంట్ (ఏఎస్పీ) నాయిని భుజంగరావుపై ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు చేసింది. సేవా కాలంలో అవినీతి చర్యలు, అనుమానాస్పద మార్గాల ద్వారా భారీగా ఆస్తులు సంపాదించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలడంతో ఈ కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఏసీబీ విడుదల చేసిన ప్రెస్‌నోట్ ప్రకారం, నాయిని భుజంగరావు తనకు తెలిసిన ఆదాయ వనరులకు మించి భారీ స్థాయిలో ఆస్తులు కూడబెట్టినట్లు సమాచారం అందడంతో అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రాథమిక ఆధారాలు లభించడంతో అవినీతి నిరోధక చట్టం, 1988 (2018 సవరణల ప్రకారం) సెక్షన్ 13(1)(బి), 13(2) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా జూన్ 3న ఏసీబీ అధికారులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంతో పాటు బంధువులు, బినామీలు, అనుబంధ వ్యక్తులకు చెందిన మొత్తం 15 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీ స్థాయిలో ఆస్తుల పత్రాలు, నగదు, బంగారం మరియు ఇతర విలువైన వస్తువులు బయటపడినట్లు అధికారులు పేర్కొన్నారు. సోదాల్లో సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో 27.29 ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలు, ఐదు ఓపెన్ ప్లాట్లు, రెండు ఇళ్లు, అలాగే హైదరాబాద్‌లో ఒక వాణిజ్య భవనం ఉన్నట్లు గుర్తించారు. అదనంగా రూ.3.83 లక్షల నగదు, రూ.8 లక్షల బ్యాంక్ నిల్వలు, దాదాపు ఒక కిలో బంగారు ఆభరణాలు లభించినట్లు ఏసీబీ వెల్లడించింది. అలాగే, సోదాల్లో మారుతి స్విఫ్ట్, కియా సెల్టోస్ వాహనాలు కూడా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ రూ.5,92,54,500గా అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల ధరలు ఇంకా అధికంగా ఉండే అవకాశముందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఇంకా సంచలన అంశంగా, నాయిని భుజంగరావు నివాసంలో 29 మద్యం బాటిళ్లు కూడా లభించినట్లు ఏసీబీ పేర్కొంది. దీనిపై అవసరమైన చర్యల కోసం ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు వెల్లడించింది. ప్రస్తుతం మరిన్ని ఆస్తులపై ధృవీకరణ, విచారణ కొనసాగుతోందని ఏసీబీ తెలిపింది. నిందిత అధికారిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు. (జూన్ 4 నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక): తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) చేపట్టిన కీలక దాడుల్లో మరో ఉన్నతాధికారి అక్రమాస్తుల కేసులో చిక్కుకున్నారు. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న తెలంగాణ అదనపు పోలీసు సూపరింటెండెంట్ (ఏఎస్పీ) నాయిని



భుజంగరావుపై ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు చేసింది. సేవా కాలంలో అవినీతి చర్యలు, అనుమానాస్పద మార్గాల ద్వారా భారీగా ఆస్తులు సంపాదించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలడంతో ఈ కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.సీబీ విడుదల చేసిన ప్రెస్‌నోట్ ప్రకారం, నాయిని భుజంగరావు తనకు తెలిసిన ఆదాయ వనరులకు మించి భారీ స్థాయిలో ఆస్తులు కూడబెట్టినట్లు సమాచారం అందడంతో అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రాథమిక ఆధారాలు లభించడంతో అవినీతి నిరోధక చట్టం, 1988 (2018 సవరణల ప్రకారం) సెక్షన్ 13(1)(బి), 13(2) కింద కేసు నమోదు చేశారు.ఈ కేసులో భాగంగా జూన్ 3న ఏసీబీ అధికారులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంతో పాటు బంధువులు, బినామీలు, అనుబంధ వ్యక్తులకు చెందిన మొత్తం 15 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీ స్థాయిలో ఆస్తుల పత్రాలు, నగదు, బంగారం మరియు ఇతర విలువైన వస్తువులు బయటపడినట్లు అధికారులు పేర్కొన్నారు.సోదాల్లో సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో 27.29 ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలు, ఐదు ఓపెన్ ప్లాట్లు, రెండు ఇళ్లు, అలాగే హైదరాబాద్‌లో ఒక వాణిజ్య భవనం ఉన్నట్లు గుర్తించారు. అదనంగా రూ.3.83 లక్షల నగదు, రూ.8 లక్షల బ్యాంక్ నిల్వలు, దాదాపు ఒక కిలో బంగారు ఆభరణాలు లభించినట్లు ఏసీబీ వెల్లడించింది.అలాగే, సోదాల్లో మారుతి స్విఫ్ట్, కియా సెల్టోస్ వాహనాలు కూడా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ రూ.5,92,54,500గా అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల ధరలు ఇంకా అధికంగా ఉండే అవకాశముందని అధికారులు అభిప్రాయపడ్డారు.

ఇంకా సంచలన అంశంగా, నాయిని భుజంగరావు నివాసంలో 29 మద్యం బాటిళ్లు కూడా లభించినట్లు ఏసీబీ పేర్కొంది. దీనిపై అవసరమైన చర్యల కోసం ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు వెల్లడించింది.ప్రస్తుతం మరిన్ని ఆస్తులపై ధృవీకరణ, విచారణ కొనసాగుతోందని ఏసీబీ తెలిపింది. నిందిత అధికారిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు

# కేసులో దర్యాప్తు వేగవంతం చేయాలి

## ఎస్పీ పరితోష్ పంకజ్

**హత్నూర, మే 4 నేషనలిస్ట్ వాయిస్:**

హత్నూర పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ఎస్పీ సూచించారు. ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలని అన్నారు.తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీ వంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానిత వ్యక్తుల వివరాలు ప్రతి సిబ్బందికి తెలుసుకొని ఉండాలని, పగలు-రాత్రి బీట్‌లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్‌లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్‌హెచ్‌ఓ కు సూచించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను పూర్తి భాధ్యతగా నిర్వర్తించాలని




ఆయన సిబ్బందికి సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని, ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్‌హెచ్‌వో శ్రీధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేకంచి ప్రజా రవాణా బస్సుల, వాన్ ళ, ఆటోల గురించి రూల్ పొసిషన్, ప్రమాదాలు జరిగి ప్రాణాలు నష్టపోకుండా హెచ్చరికలు "

**తెలంగాణ నేషనలిస్ట్ వాయిస్ జూన్ 4**

చెప్పబడే అంశాలు అన్నీ భారత రాజ్యాంగం, కార్మిక చట్టాలు, మోటారు వాహన చట్టాలు, మరియు ప్రభుత్వ ఉద్యోగుల క్రమశిక్షణా నియమాలకు సంబంధించినవి. ఈ క్రింది రాజ్యాంగబద్ధ వివరణలు తెలుసుకొండి.ఫాక్టోరీలలో పనిచేసే ప్రతి కార్మికుడికి ఒక కుటుంభం ఉంటుంది. ఆకార్మికిడికి ప్రయాణ భద్రతలో ఏదైనా లోపం జరిగి అతను, ఆమె ప్రాణాలుకోల్పోతే, ఆ కుటుంభం రోడ్డున పడుతుంది.వాహన యజమానులు, మరియు ఆ సిబ్బంది భాత్యత మరియు పర్యవసానాలకుజవాబుదారితనం వహించాలి. పర్యవేక్షణ నిమిత్తం ఆ సిబ్బంది, మరియు వాహన యజమాని ట్రాన్స్పోర్ట్ చేసేది బస్ నా , లేక వాన్ నా , లేక ఆటోనా అనే ది ప్రమేయం కాకుండా ఇద్దరూ కూడా బాధ్యులే. కొందరు ప్రైయివేటు చీ+ఆ లు చట్టవ్యతిరేకంగా రన్ జేసే ఆటో స్థాండ్లను కూడా క్రమశిక్షణ పరిధిలోకి తీసుకొని అధికారులు వారిమీద క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి.రాజ్యలలో పనిచేసే కార్మికులకు వర్తించే భద్రతా చట్టాలుసత్యవేడు, సుళ్లూరుపేట ప్రాంతాల్లో ఉన్న శ్రీ సిటీ, ఇతరలు మరియు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఈ చట్టాలు ముఖ్యంగా వర్తిస్తాయి.రాజ్యాంగ పరిరక్షణ అందరికీ చట్టం ముందు సమానత్వంఉంటుంది.సంఘాలు, ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు కార్మికులలో ఉంటుంది. బయటి ప్రైయివేటు వ్యక్తుల అజమాయిషీతో కాకుండాజీవించే హక్కు సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం సురక్షితమైన పని వాతావరణం కూడా లో భాగమే.బలవంతపు శ్రమ నిషేధం.14 సంవత్సరాల లోపు పిల్లలను ప్రమాదకర పరిశ్రమల్లో పని చేయించడం నిషేధం.కార్మికుల ఆరోగ్యం, బలం దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాజ్య లలో ఇది లోపుస్తున్నట్టు కొన్ని వైనాలు బయటపడుతున్నాయి.మానవీయమైన పని పరిస్థితులు, ప్రసూతి సదుపాయాలు కల్పించాలి.ముఖ్య చట్టాలు ఈ దేశప్రజలైన కార్మికులకు రాజ్యాంగాబద్ధంగా ఈ చట్టం ప్రకారంసురక్షితమైన పని ప్రదేశం కల్పించాలి.భద్రతా పరికరాలు ఇవ్వాలి.ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి.అత్యవసర వైద్య సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి.ప్రమాదాల రికార్డులు నిర్వహించాలి. వాటిని ప్రభుత్వలకు, ప్రజలకు తెలియజేయాలి.పని సమయంలో ప్రమాదం జరిగితే కార్మికుడికి పరిహారం చెల్లించాలి.వైద్య సదుపాయాలుప్రమాద పరిహారంప్రసూతిప్రయోజనాలుఅందిస్తుంది.(కొన్ని అంశాలు కోడ్లో అంశాలు భారత రాజ్యాంగం, కార్మిక చట్టాలు, మోటారు వాహన చట్టాలు, మరియు ప్రభుత్వ ఉద్యోగుల క్రమశిక్షణా నియమాలకు సంబంధించినవి. క్రింద రాజ్యాంగబద్ధంగా వివరిస్తున్నానలలో పనిచేసే కార్మికులకు వర్తించే భద్రతా చట్టాలుసత్యవేడు, సుళ్లూరుపేట ప్రాంతాల్లో ఉన్న శ్రీ సిటీ, ఇతర రాజ్యలు మరియు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఈ చట్టాలు ముఖ్యంగా వర్తిస్తాయి.రాజ్యాంగ పరిరక్షణఅందరికీ చట్టం ముందు సమానత్వం.సంఘాలు, ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు.జీవించే హక్కు సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం సురక్షితమైన పని వాతావరణం కూడా 21లో భాగమే.బలవంతపు శ్రమ నిషేధం.14 సంవత్సరాల లోపు పిల్లలను ప్రమాదకర పరిశ్రమల్లో పని చేయించడం నిషేధం.కార్మికుల ఆరోగ్యం, బలం దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.మానవీయమైన పని పరిస్థితులు, ప్రసూతి సదుపాయాలు కల్పించాలి.ముఖ్య చట్టాలుఈ చట్టం ప్రకారం:సురక్షితమైన పని ప్రదేశం కల్పించాలి.భద్రతా పరికరాలు ఇవ్వాలి.ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి.అత్యవసర వైద్య సదుపాయాలు ఉండాలి.ప్రమాదాల రికార్డులు నిర్వహించాలి.పని సమయంలో ప్రమాదం జరిగితే కార్మికుడికి పరిహారం చెల్లించాలి.వైద్య సదుపాయాలుప్రమాద పరిహారం ప్రసూతిప్రయోజనాలుఅందిస్తుంది.కొన్ని అంశాలు లో విలీనం అయ్యాయియంత్రాల భద్రత అగ్నిమాపక చర్యలుతాగునీరు మరుగుదొడ్లువెంటిలేషన్వంటి సదుపాయాలు తప్పనిసరి.వేలాది కార్మికులను తరలించ బస్సుల ఫిట్నెస్ విషయంలో బాధ్యతలురాజ్యాంగ ఆధారంప్రజల ప్రాణ భద్రతను ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత.బస్సుబ్రేకులుస్టీరింగ్ టైర్లు లైట్లుఎమర్జెన్సీ ఎగ్జిట్ ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వంటి అంశాల్లో ఫిట్‌గా ఉండపాటించాలి.ఫిట్‌నెస్ లేని వాహనాన్ని రోడ్డుపై నడిపితే శిక్షలు విధించవచ్చు.నిర్దిష్ట కాల వ్యవధిలోతప్పనిసరి.చేయవలసిన ముఖ్య చర్యలుబస్సుల ఫిట్నెస్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.నకిలీ జారీ కాకుండా చూడాలి.ప్రమాదకర వాహనాలపైరద్దు చర్యలు చేపట్టాలి.ఓవర్‌లోడింగ్‌ను అరికట్టాలి.డ్రైవర్ల లైసెన్సులను తనిఖీ చేయాలి.రోడ్డు భద్రతా తనిఖీలు నిర్వహించాలి. ఫిట్నెస్ తనిఖీలలో నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై




చట్టపరమైన చర్యలురాజ్యాంగ ఆధారం ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి విధానాన్ని నిర్దేశిస్తుంది.ఉద్యోగి:విధులను నిర్లక్ష్యం చేసినా అవినీతి చేసినాచట్ట విరుద్ధంగా జారీ చేసినాక్రమశిక్షణా చర్యలకు గురవుతారు.సాధ్యమైన చర్యలు నిలిపివేతలంచం తీసుకొని జారీ చేసినట్లు రుజువైతే:క్రిమినల్ కేసుజైలుశిక్షజరిమానావిధించవచ్చు.భారతీయ న్యాయ సంహిత 2023ప్రభుత్వ ఉద్యోగి ఉద్దేశపూర్వకంగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసి ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే, సంబంధిత నేర నిబంధనల కింద విచారణ జరగవచ్చు.సంక్షిప్తంగా

**కార్మికుల భద్రతకు ప్రధాన రాజ్యాంగ ప్రధాన కార్మిక చట్టాలు:**

(ప్రస్తుత కోడ్‌లలో విలీనం అయిన అంశాలు)వాహన భద్రతకు: సిబ్బందిపై చర్యలకు:ఈ అంశాల ఆధారంగా మీరు జిల్లా కలెక్టర్, లేబర్ కమిషనర్ లేదా జాతీయ రహదారుల అధికారులకు ఇవ్వడానికి ఒక అధికారిక వినతిపత్రం కూడా తయారు చేయగలను. విలీనం అయ్యాయి) యంత్రాల భద్రతఅగ్నిమాపక చర్యలుతాగునీరుమరుగుదొడ్లు వెంటిలేషన్ వంటి సదుపాయాలు తప్పనిసరి.వేలాది కార్మికులను తరలించే బస్సుల ఫిట్నెస్ విషయంలో బాధ్యతలు రాజ్యాంగ ఆధారంప్రజల ప్రాణ భద్రతను ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత. లేకుండా నడపరాదు. సరైన ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకుండా అవినీతికి పాల్పడితే మరియు వాహన యజమాని ఇద్దరూ బాద్యులే క్రమశిక్షణ చర్యలకు పాత్రులే! బస్సు:బ్రేకులుస్టీరింగ్ టైర్లు లైట్లుఎమర్జెన్సీ ఎగ్జిట్ ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వంటి అంశాల్లో ఫిట్‌గా ఉండాలి.ఫిట్‌నెస్ లేని వాహనాన్ని రోడ్డుపై నడిపితే శిక్షలు విధించవచ్చు. అధికారులు అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలకు పాత్రనిర్దిష్ట కాల వ్యవధిలో ఇన్స్పెక్షన్ జరగాలి, సమయాభావాన్నిబాట్టి వాహనదారులకు నోటీసులు జారీ చెయ్యాలి, నిర్లక్ష్యం, జాప్యం చేస్తే అధికారులు కూడా క్రమశిక్షణ చర్యలకు పాత్రులే!తప్పనిసరిగా నిర్వహించాల్సినవి చేయవలసిన ముఖ్య చర్యలుబస్సుల ఫిట్నెస్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. నకిలీ జారీ కాకుండా చూడాలి.ప్రమాదకర వాహనాలపై రద్దు చర్యలు చేపట్టాలి.ఓవర్‌లోడింగ్‌ను అరికట్టాలి.డ్రైవర్ల లైసెన్సులను తనిఖీ చేయాలి.రోడ్డు భద్రతా తనిఖీలు నిర్వహించాలి. డ్రైవర్ల ఆరోగ్య స్థితిగతులు, మరియు మధ్యపాన సేవన అంశాలను కూడా అధికారులు పర్యవేక్షంచాలి.ఫిట్నెస్ తనిఖీలలో నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి రాజ్యాంగ ఆధారంప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి విధానాన్ని నిర్దేశిస్తుఉద్యోగి:విధులను నిర్లక్ష్యం చేసినా అవినీతి చేసినా చట్ట విరుద్ధంగా జారీ చేసినా క్రమశిక్షణా చర్యలకు గురవుతారు.సాధ్యమైన చర్యలు నిలిపివలంచం తీసుకొని జారీ చేసినట్లు రుజువైతే:క్రిమినల్ కేసు జైలు శిక్షజరిమానావిధించవచ్చు. భారతీయ న్యాయ సంహిత 2023ప్రభుత్వ ఉద్యోగి ఉద్దేశపూర్వకంగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసి ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే, సంబంధిత నేర నిబంధనల కింద విచారణ జరగవచ్చు.సంక్షిప్తంగా కార్మికుల భద్రతకు ప్రధాన రాజ్యాంగ ప్రధాన కార్మిక చట్టాలు: (ప్రస్తుత కోడ్‌లలో విలీనం అయిన అంశాలు) వాహన భద్రతకు:సిబ్బందిపై చర్యలకు:2023లో వర్తించే నేర నిబంధనలఈ అంశాల ఆధారంగా మీరు జిల్లా కలెక్టర్, లేబర్ కమిషనర్ లేదా జాతీయ రహదారుల అధికారులకు ఇవ్వడానికి ఒక అధికారిక కూడా తయారు చేసి ఇవ్వవచ్చు.

# జమీందారీ పోకడలు పక్కన పెట్టండి.. జనంలోకి వెళ్లండి'..

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ జూన్ 4 భీంగల్ మండల్ న్యూస్**

లీడర్లకు సీఎం రేవంత్ మాస్ వార్నింగ్ఇప్పటి వరకు పాలనపై ఫోకస్ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇప్పుడు పార్టీని గాడిలో పెట్టే పనిలో పడ్డారు. మెయిన్‌గా పార్టీపైనా, లీడర్లపైనా దృష్టి పెట్టారు. కొందరు నేతల తీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. 'జమీందారీ పోకడలు పక్కన పెట్టండి.. జనంలోకి వెళ్లండి' అంటూ గట్టిగానే మాట్లాడారు. తనతో సహా ఎవరికీ మినహాయింపులు లేవంటూ కఠిన నిబంధనలు పెట్టారు. మరి పీఏసీ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆ కీలక వ్యాఖ్యలు ఏంటి? ఎమ్మెల్యేలకు ఇచ్చిన టార్గెట్ ఏంటి?కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం హాట్ హాట్‌గా సాగింది. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల తీరుపై సీఎం రేవంత్ రెడ్డి చిన్నపాటి క్లాస్ తీసుకున్నారు. అధికారంలోకి వచ్చామన్న గర్వంతో కొందరు నేతలు క్షేత్రస్థాయిని మర్చిపోతున్నారనే సంకేతాలు రావడంతో సీఎం అలర్ట్ అయ్యారు. ఇకపై కుర్చీల్లో కూర్చుంటే కుదరదు.. జనం మధ్యలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. నెలలో మూడు రోజుల పాటు తానే స్వయంగా స్వయంగా కార్యకర్తలకు సమయం కేటాయిస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అలాగే ఇన్‌ఛార్జ్ మంత్రులు ప్రతి 10 రోజులకు ఒకరోజు కచ్చితంగా పార్టీ కోసమే పని చేయాలని ఆదేశించారు. మంత్రుల నుంచి కార్పొరేషన్ ఛైర్మన్ల వరకు.. ఈ రూల్ అందరికీ వర్తిస్తుందని, ఇందులో ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు.లీడర్లు గ్రౌండ్‌లో ఉంటేనే.. కార్యకర్తలు బూత్ స్థాయిలో యాక్టివ్‌గా ఉంటారనేది సీఎం రేవంత్ రెడ్డి భావన. పార్టీ కోసం కష్టపడిన పీసీసీ మాజీ అధ్యక్షులందరినీ కలుపుకొని వెళ్లాలని, వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ఇదే సమయంలో కొందరు ఎమ్మెల్యేల తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు ఎమ్మెల్యేలు ఏకపక్షంగా వ్యవహరిస్తూ.. సొంత ఇమేజ్ కోసం పాకులాడుతున్నారని మండిపడ్డారు. మరికొందరు ఎమ్మెల్యేలు జమీందార్లుగా మారారని, సొంత ప్రచారంతో డబ్బా కొట్టుకుంటున్నారు తప్ప.. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను జనం లోకి తీసుకెళ్లడం లేదంటూ ఫైర్ అయ్యారు.అటు సోషల్ మీడియా వాడకంపై కూడా సీఎం క్లాస్ తీసుకున్నారు. ఎమ్మెల్యేలు సోషల్ మీడియాను కేవలం తమ భజన కోసమే వాడుకుంటున్నారని, పార్టీ ప్రచారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే.. సోషల్ మీడియాను ఎలా వాడాలనే దానిపై ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని పీసీసీని ఆదేశించారు. మొత్తం మీద పాలనతో పాటు పార్టీని కూడా గాడిలో పెట్టేందుకు రేవంత్ రెడ్డి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. రూట్ మార్చకపోతే.. భవిష్యత్తు మారదు అనే గట్టి సిగ్నల్స్ ఇచ్చారు.





# హుస్నాబాద్ రెడ్డి కాలనీలో వివాదం...!

## సిసి ఫుటేజ్ పరిశీలించాలని బాధితుడు విజ్ఞప్తి..

### ఆకుల పృథ్వీధర్.

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ హుస్నాబాద్**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన ఆకుల పృథ్వీధర్ తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలుగా రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్నానని, 2021లో ఇంటి నిర్మాణం ప్రారంభించినప్పటి నుంచి ఇంటి పక్కన నివసిస్తున్న వలువోజు రామేశ్వరాచారి, వలువోజు భాస్కరాచారిల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు. వ్యక్తిగత కక్షతో వారు మానసికంగా వేధిస్తూ, అసభ్య పదజాలంతో దూషిస్తూ, తన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి ముందు వాహనాలు నిలపకుండా అడ్డుకోవడం, ఇంటి గేటు వద్ద ధ్వంసానికి ప్రయత్నించడం, తాను ఇంట్లో లేని సమయంలో ఇంటి ముందు రెడ్ మార్కింగ్ వేయడం, ఇల్లు ఖాళీ చేసి వెళ్లాలని బెదిరించడం వంటి చర్యలకు పలుమార్లు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ విషయమై స్థానిక పెద్దమనుషులు జోక్యం చేసుకున్నా వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఈ ఘటనలపై పలుమార్లు స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు మున్సిపల్ కార్యాలయం, ప్రజావాణి కార్యక్రమాల్లో ఫిర్యాదులు సమర్పించానని, పోలీసుల సమక్షంలో కుదిరిన ఒప్పందాలను కూడా వారు గౌరవించడం లేదని తెలిపారు. రెడ్ మార్కింగ్ విషయమై ప్రశ్నించిన సందర్భంగా వలువోజు భాస్కరాచారి, అతని కుటుంబ సభ్యులు అసభ్యకరంగా ప్రవర్తించి తనపై దుర్భాషలాడారని, దీనిపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేశానని వెల్లడించారు. అయితే ప్రస్తుతం వలువోజు రామేశ్వరాచారి, వలువోజు భాస్కరాచారిలు తమకే అన్యాయం జరిగినట్లు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది పూర్తిగా అవాస్తవమని ఖండించారు.విధి నిర్వహణలో భాగంగా స్పందించిన పోలీసు అధికారులు, మున్సిపల్ కమిషనర్‌తో పాటు సమస్య పరిష్కారానికి కృషి చేసిన పెద్దమనుషులపై కూడా నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు.వలువోజు భాస్కరాచారి చేసిన పలు చర్యలు తమ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయని, అవసరమైతే సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.


# తల్లి కూతుర్లు మిస్సింగ్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ నిజామాబాద్ జిల్లా**

తేదీ 03-06-2026 న ఉదయం సుమారు 10.00 గంటలకు కరగుల సుహాని గాయత్రి, భర్త రవివర్మ, వయస్సు 29 సంవత్సరాలు =/శీ వేల్పూర్ తన ఇద్దరు కుమార్తెలతో కలిసి లక్కోర గ్రామంలోని తన ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి ముచ్కూర్ నుండి బయలుదేరింది. అనంతరం ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు బంధువుల వద్ద మరియు ఇతర ప్రాంతాలలో వెతికినప్పటికీ వారి ఆచూకీ లభించలేదు.అని కరగుల సుహాని అన్న రెడ్డి దినేష్, తండ్రి గంగాధర్, ముచ్కూర్ గ్రామం భీంగల్ గారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.కనిపించకుండా పోయిన సమయంలో గాయత్రి ఎరుపు రంగు దుస్తులు, పెద్ద కుమార్తె నీలం రంగు దుస్తులు, చిన్న కుమార్తె తెలుపు రంగు దుస్తులు ధరించి ఉన్నారు.

**గుర్తింపు వివరాలు:**

కరగుల సుహాని ఏ గాయత్రి: ఎత్తు సుమారు 5 అడుగులు, మధ్యస్థ నలుపు వర్ణం.కరగుల సుధీక్షా దేవి (7 సంవత్సరాలు): ఎత్తు సుమారు 3 అడుగులు, మధ్యస్థ నలుపు వర్ణం.కరగుల ఆద్య (4 సంవత్సరాలు): ఎత్తు సుమారు 2 అడుగుల 9 అంగుళాలు,ఈ మేరకు భీంగల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. కనిపించకుండా పోయిన మహిళ మరియు చిన్నారుల ఆచూకీ తెలిసినవారు భీంగల్ పోలీసు వారికి సంచారం ఇవ్వగలరు సెల్ నెంబర్ 8712659866 స్టేషన్ హౌస్ ఆఫీసర్ భీంగల్ పోలీస్ స్టేషన్.



# రైతుల సంక్షేమమే లక్ష్యంగా వడ్ల కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్)

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ :దుబ్బాక నియోజకవర్గం**

తొగుట మండలం తుక్కపూర్ గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హామాలీల కొరత లేకుండా చూడాలని, ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు కట్టుబడి ఉందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, ఏపీఎం, తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, తుక్కాపూర్ సర్పంచ్ కళావతి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్నం భూపాల్ రెడ్డి, కూచి మహిపాల్ రెడ్డి, భరత్ తేజ, స్వామి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జూదంపై రాచర్ల పోలీసుల దాడి...

## ముగ్గురు పట్టివేత, నగదు, మొబైల్ ఫోన్ల స్వాధీనం

**మార్కాపురం నేషనలిస్ట్ వాయిస్ జూన్ 4 )**

అక్రమ జూదం మరియు అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా మార్కాపురం జిల్లా రాచర్ల ఎస్.ఐ కోటేశ్వర రావు రాచర్ల ఫారం గ్రామ శివారులో జూదంపై ప్రత్యేక దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు చేపట్టిన ఈ దాడిలో జూదానికి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాడి సందర్భంగా నిందితుల వద్ద నుంచి రూ.6,600 నగదు మరియు 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పోలీసులు తెలిపారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై మార్కాపురం జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని, ప్రజలు కూడా తమ పరిసరాల్లో జూదం, మట్కా, క్రికెట్ బెట్టింగ్ లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికకు ప్రజల మద్దతు 99 రోజుల కార్యాచరణపై సమీక్ష సమావేశం

## ఒకటో వార్డులో అభివృద్ధి పనితీరుకు ప్రశంసల జల్లు

**దమ్మపేట, జూన్ 4, నేషనలిస్ట్ వాయిస్.**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఒకటో వార్డులో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్ పనితీరుపై ప్రజలు, స్థానిక నాయకులు, వార్డు పెద్దలు ప్రశంసలు కురిపించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చొరవ చూపడం వల్ల వార్డులో గణనీయమైన మార్పు కనిపిస్తోందని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు. వార్డు పరిధిలో రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో కౌన్సిలర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే నాయకుడిగా దేరంగుల ప్రసాద్ గుర్తింపు పొందారని వక్తలు కొనియాడారు. సమావేశంలో మాట్లాడిన పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక లక్ష్యాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టి అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజల సహకారంతో ఒకటో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగిస్తామని కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, పీసీసీ సభ్యుడు తుమ్మా రాంబాబు, మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, వార్డు ప్రజలు, యువకులు, మహిళలు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# 40 ఏళ్లు గా శ్రీశైలం నిర్వాసితుల గోడు వినిపించడం లేదా..?

## 98 జీవోను వెంటనే అమలు చేయాలి: బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య

**జూన్ 4: నేషనలిస్ట్ వాయిస్**

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జీవో 98 తీసుకొచ్చారు. జీవోను వెంటనే అమలు చేయాలని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 98 జీవో అమలులో జరుగుతున్న జాప్యం వల్ల వేలాది నిర్వాసిత కుటుంబాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. నిర్వాసితులకు 98 జీవో కింద లభించాల్సిన హక్కులు దానం కాదని, అవి వారి రాజ్యాంగబద్ధమైన హక్కులని స్పష్టం చేశారు. గత సంవత్సరం జటపోల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు సభలో శ్రీశైలం నిర్వాసితుల డిమాండ్లు న్యాయమైనవేనని, వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు తప్ప అమలు చేయలేదని గుర్తు చేశారు. అదే సభలో మంత్రి దామోదర రాజనర్సింహ, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ప్రత్యేక చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు 6సార్లు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా ఉన్నప్పటికిని నిర్వాసితుల సమస్యలపై సానుకూలంగా మాట్లాడినప్పటికీ, హామీలు ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, ముఖ్యమంత్రులు మారుతున్నారు, కానీ రాష్ట్రానికి వెలుగులు నింపిన శ్రీశైలం నిర్వాసితుల జీవితాలో మాత్రం చీకట్లో మిగిలాయి... వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు."రాష్ట్ర అభివృద్ధి కోసం అన్నీ కోల్పోయిన నిర్వాసితులకు 40 ఏళ్లుగా న్యాయం జరగకపోవడం బాధాకరం. ఈ గోడు పాలకులకు వినిపించడం లేదా..? నిర్వాసిత కోల్పోయిన ఇళ్లు.. బంగారంలాంటి భూములు, హక్కులు మాకు కావాలి. 98 జీవో అమలు చేసి ఉద్యోగాలు, భూ హక్కులు కల్పించకపోతే




గత పాలకులకు పట్టిన గతే ప్రస్తుత పాలకులకు కూడా వచ్చే ఎన్నికల్లో తప్పదు" అని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య హెచ్చరించారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీశైలం నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉద్యోగ భద్రత, నష్టపరిహారం, అవకాశాలు, పునరావాసం, భూ హక్కులు కల్పించేలా చర్యలుతీసుకోవాలని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిర్వాసితుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని, వారి హక్కులను కాలరాస్తే ప్రజలు వచ్చే ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠంచెబుతారని హెచ్చరించారు. 40 ఏళ్లుగా న్యాయం కోసంఎదురుచూస్తున్నశ్రీశైలం98+శీ,నిర్వాసితుల వారి కన్నీళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ విష్ణు, ప్రధాన కార్యదర్శి అంజి, కోశాధికారి ప్రశాంత్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం పాలక ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి

## చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి -- సీపీఐ సీనియర్ నాయకులు కె. స్వామి

**ద్వారక నగర్ జూన్ 04 నేషనలిస్ట్ వాయిస్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే ప్రవేశపెట్టి అమలు చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన జాతీయ మహిళా సమాఖ్య 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంటేరియన్ గీతా ముఖర్జీ పోరాటాల ఫలితంగా వచ్చిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లును నేటికీ ఆమోదించకుండా, బూటకపు వాగ్దానాలతో కేంద్ర ప్రభుత్వం మహిళలను మభ్యపెడుతోందని ఆయన విమర్శించారు. కుంటి సాకులు చెప్పకుండా వెంటనే బిల్లును ఆమోదించాలని కోరారు. దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మరింత పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన మహిళలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లిమడికొండ ఓదెమ్మ మహిళా సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహిళలు కేక్ కట్ చేసి



శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి లికనకరాజు, మహిళా సమాఖ్య నాయకులు లిఆసాల రమ, శనిగరపు తిరుమల సీపీఐ ప్రజా సంఘాల నాయకులు లికరీం, శేఖర్‌లిఆఫీస్ కార్యదర్శి లితొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభల్లో వార్డు అభివృద్ధిపై అవగాహన

**జమ్మికుంట, జూన్ 04, నేషనలిస్ట్ వాయిస్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో వార్డు సభలను నిర్వహిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం గురువారం 12, 19, 20, 23, 24, 26 వార్డుల్లో సభలు నిర్వహించి ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, వార్డుల్లో ఉన్న ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల అమలు, జల్ సంచయ్ -- జల్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ఏర్పాటు, డ్రైన్ల పూడికతీత, శుభ్రపరిచే పనులు, రుతుపవనాల సన్నద్ధత ప్రణాళికలు, తాగునీటి సరఫరా, నిర్వహణ, నీటి నిల్వల నివారణ, పారిశుధ్య చర్యలు, రోడ్ల నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), ఏఈ వికాస్, జేఏఓ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, భాస్కర్, పలువురు వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వర్షాల కారణంగా ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంఅత్యవసర నియంత్రణ కేంద్రం (ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్) సంప్రదింపు నంబర్లు భారీ వర్షాల కారణంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు



24 గంటలపాటు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. టోల్ ఫ్రీ నంబర్ 8712037400,సంప్రదించవలసిన అధికారులు ఏ. ఆకాశ్ ఉదయం 08:00 గంటల నుండి రాత్రి 08:00 గంటల వరకు,బి. సాయికుమార్ రాత్రి 08:00 గంటల నుండి ఉదయం 08:00 గంటల వరకు పై నంబర్ లో అందుబాటులో ఉంటారని. భారీ వర్షాల కారణంగా ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తినట్లయితే పై నంబర్ లకు సంప్రదించి సమాచారం అందించాలని మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కోరారు.

# ప్రజా పాలన -- ప్రగతిప్రణాళిక కార్యక్రమం

## ఎంపీడీవో క్రాంతికుమార్

**పెద్ద శంకరంపేట్: జూన్ 4: నేషనలిస్ట్ వాయిస్:**

మెదక్ జిల్లా, పెద్ద శంకరంపేట్ మండలం మక్తా లక్ష్మాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించబడింది. గ్రామ సభలో వర్షాకాల సంసిద్ధత, తాగునీటి సరఫరా, గ్రామ పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, హరితహారం, పల్లె ప్రగతి కార్యక్రమాల గ్రామాభివృద్ధికి సంబంధించిన ఇతర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో క్రాంతి కుమార్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రత, పచ్చదనం, తాగునీటి సదుపాయాలు ప్రజల సమస్యపరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ ప్రజలు తెలియజేసిన సమస్యలు, సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అకుల శ్రీనివాస్, ఏపీఓ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అనుమతి లేని క్లినిక్ లను సీజ్ చేసిన వైద్యాధికారులు

## గుర్తింపు ఉన్న వైద్యశాలలోనే చికిత్స చేసుకోవాలి - డాక్టర్ రవీందర్

**ఆర్మూర్, నేషనలిస్ట్ వాయిస్, జూన్ 4 :-**

అనుమతులు లేని గుర్తింపు లేని క్లినిక్ లను జిల్లా వైద్యాధికారిణి రాజశ్రీ సీజ్ చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని కమల నెహ్రూ కాలనీలో గల భారతి క్లినిక్ మరియు ప్రియాంక క్లినిక్ లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా డాక్టర్ సమీర్రాయ్ డాక్టర్ జుగ్రాయ్ లు ఎటువంటి అర్హత మరియు అనుభవం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రోగులకు వైద్యం చేయడంతో ఆయా క్లినిక్ లను అధికారులు గురువారం సీజ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డాక్టర్ సమీర్ రాయ్ డాక్టర్ జుగ్రాయ్ లపై కేసు నమోదు చేశారు. ఆయా క్లినిక్ లపై ఫిర్యాదులు ఉండడంతో గతంలోనే అధికారులు సీజ్ చేసిన మళ్లీ ఫిర్యాదులు అందడంతో అధికారులు వచ్చి తనిఖీలు నిర్వహించి మళ్లీ వైద్యం చేస్తున్నట్టు గుర్తించి క్లినిక్ లను సీజ్ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ తెలిపారు. ఎటువంటి అర్హత అనుభవం లేని డాక్టర్ల వైద్యశాలలలో చికిత్సలు చేసుకోవద్దని మంచి అనుభవం అర్హత గల డాక్టర్లు ఆర్మూర్ ప్రాంతంలో అందుబాటులో ఉన్నారని అర్హత గల వారి వద్ద చికిత్సలు చేయించుకోవాలని డాక్టర్ రవీందర్ ప్రజలను కోరారు. ఇట్టి తనిఖీలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రోహిత్, కోహ్లీ వన్డే సిరీస్ ఆడతారా? ఫిట్‌నెస్‌పై కొనసాగుతున్న సస్పెన్స్

అఫ్ఘానిస్థాన్‌తో జూన్ 13 నుంచి ప్రారంభం కానున్న 3 వన్డేల సిరీస్‌లో భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారా లేదా అనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. గాయాల కారణంగా వీరిద్దరూ దూరమవుతున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డస్కటే స్పందించారు. ఫిట్‌నెస్ ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయని, వైద్య బృందం నివేదిక ఆధారంగా త్వరలోనే అధికారిక నిర్ణయం ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ .. ప్రస్తుతం టెస్ట్, టీ20లకు గుడ్‌బై చెప్పి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జరిగే ప్రపంచకప్‌లో ఆడటమే లక్ష్యంగా వీరిద్దరూ అడుగులు వేస్తున్నారు. ఇక స్వదేశంలో జూన్ 13 నుంచి అఫ్ఘానిస్థాన్‌తో భారత్ వన్డే సిరీస్‌లో ఆడనుంది. మొత్తంగా మూడు వన్డే మ్యాచ్‌లు ఈ సిరీస్‌లో జరుగుతాయి. ఇందుకోసం ఎంపిక చేసిన జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ రోహిత్, కోహ్లీలు ఈ సిరీస్‌లో ఆడేది అనుమానంగా మారింది.ధర్మశాల వేదికగా తొలి వన్డే జరగనుంది. శుభమన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఈ సిరీస్‌లో తలపడనుంది. అయితే గాయాల కారణంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. వన్డే సిరీస్‌కు దూరమవుతారనే ప్రచారం జరుగుతోంది. దీనిపై రకరకాల వార్తలు వస్తున్నాయి. రోహిత్ దూరమయ్యాడని.. కోహ్లీ ఆడతాడా లేడా అనేది తేలాల్సి ఉందని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డస్కటే ఈ విషయంపై అప్‌డేట్ ఇచ్చాడు. “బయట ఎలాంటి చర్చ జరిగినా అనవసరం. అధికారికంగా మేం త్వరలోనే సమాచారం ఇస్తాం. విరాట్ కోహ్లీ లేదా రోహిత్ శర్మ వంటి పెద్ద ఆటగాళ్లు సిరీస్‌లో ఆడకపోవడం బిగ్ న్యూస్ అవుతుందని తెలుసు. ఫిట్‌నెస్‌కు సంబంధించి ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయి. సిరీస్ ప్రారంభానికి ఇంకొంత సమయం ఉంది. ఆలోగా మేం నిర్ణయం తీసుకుంటాం. ఫిట్‌గా ఉంటే తుది జట్టులో ఉంటారు. లేకపోతే అందుకు తగినట్టుగా మార్పులు చేసుకుంటాం. వైద్య బృందం నిర్ణయం తర్వాత.. ఆయా ఆటగాళ్ల పరిస్థితిపై అధికారికంగా స్పందిస్తాం” అని టెన్ డస్కటే చెప్పాడు. వన్డే సిరీస్ కోసం భారత జట్టు..శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గూర్నూర్ బ్రార్, హర్ష్ దూబె.



# హర్మన్‌ప్రీత్ ఖాతాలో మరో వరల్డ్ రికార్డు

క్రికెట్ అంటేనే ఇండియా పేరు మార్మోగిపోతోంది. అది ఏ ఫార్మెట్ కాని.. రికార్డులు తిరగరాస్తున్నారు. భారత మెన్ క్రికెట్ జట్టుతో సమానంగా విమెన్ క్రికెట్ జట్టు కూడా పటిష్టంగానే ఉంది. ఇక భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రపంచ రికార్డు సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త చరిత్ర లిఖించారు. ఇప్పటి వరకు న్యూజిలాండ్ క్రీడాకారిణి సుజీ బేట్స్ (367 మ్యాచ్‌లు) ఆడి టాప్ ప్లేసులో ఉండగా.. ఇంగ్లండ్‌లోని టాంటన్‌లో మంగళవారం జరిగిన మూడో టీ20 మ్యాచ్ తర్వాత హర్మన్‌ప్రీత్ కౌర్ కెరీర్‌లో 368వ అంతర్జాతీయ మ్యాచ్ పూర్తి చేసుకుంది. దీంతో న్యూజిలాండ్ ప్లేయర్ పేరుతో ఉన్న రికార్డును అధిగమించారు. ఈ జాబితాలో సుజీ బేట్స్ రెండో స్థానంలో ఉండగా ఆస్ట్రేలియాకు చెందిన ఎల్లీస్ పెర్రీ (357 మ్యాచ్‌లు) మూడో స్థానంలో కొనసాగుతున్నారు. 2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన 37 ఏళ్ల హర్మన్‌ప్రీత్ పంజాబ్‌కు చెందిన ఆల్‌రౌండర్. ప్రస్తుతం విమెన్ టీమిండియా జట్టు సారథిగా ఉంది. ఇప్పటివరకు 7 టెస్టులు, 164 వన్డేలు, 197 టీ20 మ్యాచ్‌లు ఆడారు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను భారత్ 1-2 తేడాతో కోల్పోయినప్పటికీ నిర్ణయాత్మకమైన ఆఖరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ హాఫ్ సెంచరీతో రాణించడం విశేషం. 2025లో భారత జట్టుకు తొలిసారిగా మహిళల ప్రపంచకప్ అందించిన కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ అరుదైన ఖ్యాతిని సొంతం చేసుకుంది. అంతే కాదు విమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్‌కు పలు టైటిళ్లు సాధించిపెట్టిన భారత మహిళల క్రికెట్ సారథిగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ఇక ఆట పరంగా చూసుకుంటే కూడా కౌర్ బ్యాటింగ్, బౌలింగ్ తో పాటు కెప్టెన్సీని కూడా సమర్ధవంతంగా పోషిస్తూ ఆల్‌రౌండర్ ప్రతిభను చాటుకుంటోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ అరుదైన ఘనత సాధించడంపై సహచర క్రీడాకారులు, జట్టు ప్రధాన కోచ్ అభినందనలు తెలిపారు. మహిళల క్రికెట్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో ఆమె స్థిరత్వం, ప్రశంసిస్తున్నాయి.

# ధోనీ లేని లోటు స్పష్టంగా తెలిసింది

ఐపీఎల్ 2026 సీజన్ లో మోస్ట్ పాపులర్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కు తీవ్ర నిరాశే మిగిలింది. పాయింట్ల టేబుల్ లో ఎనిమిదో ప్లేస్ కే పరిమితమై ప్లే ఆఫ్స్ రేస్ నుంచి తప్పుకుంది. టోర్నమెంట్ లో సంజూ శాంసన్ లాంటి ప్లేయర్స్ సాలిడ్ పర్ఫార్మెన్స్ తో ఆశలు రేపినా, ఓవరాల్ గా 14 మ్యాచుల్లో 12 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. ఈ దారుణమైన ఫెయిల్యూర్ పై సీఎస్కే మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ లో సీరియస్ గా స్పందించాడు. సంజూ శాంసన్, అకీల్ హొసేన్, అన్షుల్ కాంబోజ్ ఎఫర్ట్స్ ను మెచ్చుకుంటూనే, మేనేజ్‌మెంట్ వేలం స్ట్రాటజీలను కంప్లీట్ గా మార్చాలని సూచించాడు. కోట్ల రూపాయలు పెట్టి తప్పుడు ప్లేయర్లను కొనడం వల్లే టీమ్ కాంబినేషన్ దెబ్బతిందని అశ్విన్ విశ్లేషించాడు. వేలం వ్యూహాలను పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పాడు. ఫైనల్ చేరిన రెండు టీమ్స్ వెంకటేష్ అయ్యర్, జేసన్ హోల్డర్ లను కేవలం రూ. 7 కోట్లకే దక్కించుకుని సక్సెస్ అయ్యాయని గుర్తు చేశాడు. ఒక్కొక్కరికి రూ. 14 కోట్లు చొప్పున భారీగా ఖర్చు పెట్టే కంటే, ఇలాంటి ఇద్దరు ప్లేయర్లను తీసుకుంటే యూత్, ఎక్స్ పీరియన్స్ పర్ఫెక్ట్ గా కుదిరేదని అభిప్రాయపడ్డాడు. సీఎస్కే ప్లేయర్స్ ఒక టీమ్ లాగా కలవలేకపోయారని, వారికి సరైన రోల్ క్లారిటీ లేకపోవడం మైనస్ అయిందని స్పష్టం చేశాడు. ఇతర టీమ్స్ కు సీజన్ స్టార్ట్ అవ్వడానికి ముందే ఇంజూరీలు అయితే, సీఎస్కే కి మాత్రం మ్యాచ్ లు మొదలయ్యాక ప్లేయర్స్ గాయపడ్డారని అశ్విన్ గుర్తు చేశాడు. ఎంత ట్రై చేసినా ఆ ఇంజూరీల ప్రెజర్ నుంచి టీమ్ కోలుకోలేకపోయిందని అన్నాడు. అలాగే మ్యాచ్ లలో ప్లేయర్ల ఇన్సర్షన్ పాయింట్లు కూడా తప్పుగా ఇచ్చారని విమర్శించాడు.





# రిటైర్మెంట్ ప్రకటించిన కోన శ్రీకర్ భరత్

భారత వికెట్ కీపర్, తెలుగు తేజం కోన శ్రీకర్ భరత్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా గురువారం వెల్లడించాడు. గర్వంతో, కృతజజతా భావంతో ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. దేశం కోసం ఆడటం తన జీవితంలో లభించిన గొప్ప గౌరవమని తెలిపాడు. ‘ఎంతో గర్వంతో, కృతజ్ఞతాభావంతో నేను అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నాను. దేశం తరపున ఆడటం జీవితంలో నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. నా ఈ ప్రయాణంలో ఎంతో పట్టుదల, బలం అవసరమయ్యాయి. కానీ టెస్ట్ క్రికెట్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నా. నా కెరీర్‌కు అండగా నిలిచిన బీసీసీఐ, కోచ్‌లు, మేనేజర్లందరికీ నా ధన్యవాదాలు. అత్యున్నత స్థాయిలో ఆడటానికి గొప్ప వాతావరణాన్ని సృష్టించి, నాకు నిరంతరం మద్దతుగా నిలిచినందుకు మీ అందరికీ స్పెషల్ థ్యాంక్స్. నా సహచర ఆటగాళ్లందరికీ బిగ్ థ్యాంక్స్. మనమందరం కలిసి పంచుకున్న క్షణాలు, సాధించిన విజయాలు నా కెరీర్‌లో ఎంతో సహాయపడ్డాయి. మీరందరూ లేకపోతే నా కలను నిజం చేసుకోవడం, ఇన్నేళ్లపాటు ఈ ఆటను ఆడటం నాకు సాధ్యమయ్యేది కాదు. నా ప్రతిభను నిరూపించుకోవడానికి, గుర్తింపు తెచ్చుకోవడానికి నాకు అవకాశం కల్పించిన నా ఐపీఎల్ అరంగేట్ర కెప్టెన్ విరాట్ కోహ్లీ, టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ, నా టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సార్‌కి ధన్యవాదాలు. భారత్-ఏ జట్టు నుంచి టీమిండియా వరకు ఆయన అందించిన గైడెన్స్ ఎప్పటికీ మరవలేనిది.



# వైభవ్ సూర్యవంశీకి టీమిండియా పిలుపు?

ఐపీఎల్ వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీని టీమిండియాలోకి తీసుకురావాలనే వాదన చాలా బలంగా వినిపిస్తోంది. లెజెండ్రీ క్రికెటర్ల దగ్గర నుంచి సామాన్య అభిమాని వరకూ వైభవ్ టీమిండియాలోకి రావాలనే కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ కూడా అటువైపు అడుగులు వేస్తోంది. సూర్యవంశీకి జాతీయ జట్టులో చోటు కల్పించాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ కూడా తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా సూర్యకుమార్ యాదవ్ స్థానంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్‌ను ఆడించాలని చూస్తోంది. టీమిండియా టీ20 వరల్డ్‌కప్ అందించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ శకం ఇక దాదాపు ముగిసినట్టే. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్‌ను టీమిండియా టీ20 కెప్టెన్‌గా తొలగిస్తున్నారనే వార్తలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆ ప్లేస్‌లో సర్పంచ్ సాబ్ శ్రేయాస్ అయ్యర్‌ను నూతన కెప్టెన్‌గా నియమిస్తున్నారని కూడా తెలుస్తోంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024, 2026లో వరుసగా రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్.. ఇప్పుడు మూడోసారి టైటిల్ గెలిచి రికార్డు సృష్టించాలని ఉంది. దాంతో టీ20 వరల్డ్‌కప్ 2028 టార్గెట్‌గా బీసీసీఐ అడుగులు వేస్తోంది. ఆ క్రమంలోనే సూర్యకుమార్ యాదవ్‌ను తప్పించనున్న బీసీసీఐ.. యువ ఆటగాళ్లు, అనుభవం ఉన్న ప్లేయర్లతో జట్టును సిద్ధం చేయాలని ఫిక్స్ అయినట్టుంది. ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీతో పాటు రెండుసార్లు ఆర్సీబీని ఛాంపియన్‌గా నిలిపిన రజత్ పటిదార్‌ను టీ20 జట్టులోకి తీసుకురావాలని బీసీసీఐ ప్లాన్ చేస్తోంది. కేవలం 15 ఏళ్ల వయస్సులోనే జాతీయ జట్టులో చోటు కల్పించడం సరైనదేనా? అనే చర్చ జరుగుతున్నప్పటికీ.. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ మాత్రం సూర్యవంశీకి టీమిండియా క్యాప్ అందించాలని చాలా సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను పూర్తిగా తొలగిస్తే అతని స్థానంలో నెంబర్ 4లో రజత్ పటిదార్‌ను ఆడిస్తే బాగుంటుందేమో అని బీసీసీఐ పరిశీలిస్తోంది. రోహిత్ శర్మ సరసన కూడా నిలిచాడు.

# సూర్యకుమార్ యాదవ్‌పై వేటు..




పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై భారత సెలెక్టర్లు వేటు వేసినట్లు తెలుస్తోంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 గెలిచినా అతన్ని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించేందుకు అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. గతేడాదిగా సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. దాంతోనే జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుందని ఓ అధికారి మీడియాకు తెలిపారు. అప్‌కమింగ్ సిరీస్‌ల్లోనూ అతనికి చోటు దక్కే అవకాశం లేదని స్పష్టం చేశారు. ‘సూర్యకుమార్ యాదవ్‌ను టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని బీసీసీఐ నిర్ణయించింది. అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్ సారథ్య బాధ్యతలు చేపడుతాడు. ఐర్లాండ్, ఇంగ్లండ్తో జరిగే టీ20 సిరీస్‌ల్లో టీమిండియాను శ్రేయస్ అయ్యర్ నడిపిస్తాడు.5 అర్ధసెంచరీలతో 498 పరుగులు చేసి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.

# నా మనసంతా పెద్ది చుట్టే తిరుగుతోంది

## పొలాచ్చి లో ఉండిపోవడంతో రాలేక పోయాపెద్ది విజయంపై చిరంజీవి అభినందనలు

తాను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా తన మనసంతా 'పెద్ది' దగ్గరే ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' నేడు ప్రేక్షకుల ముందుకువచ్చి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఒక తండ్రిగా, నటుడిగా తనకెంతో గర్వంగా ఉందంటూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఈసందర్భంగా చిత్రబృందాన్ని అభినందించారు. నేను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా కూడా నా మనసంతా 'పెద్ది' దగ్గరే ఉంది. గత రెండేళ్లుగా ఈ సినిమా కోసం చరణ్ పడిన కష్టం, పెట్టిన శ్రద్ధాసక్తులు అన్నీ దగ్గర నుంచి చూశాను. ఈ రోజు ప్రేక్షకుల ప్రేమ, ప్రశంసలు చూస్తుంటే ఒక తండ్రిగా మాత్రమే కాదు, ఒక నటుడిగా కూడా ఎంతో గర్వంగా అనిపిస్తోంది. 'పెద్ది' పాత్రలో పూర్తిగా లీనం కావడానికి తను అహర్నిశలు చేసిన కృషి, పట్టుదల, నిజాయతీ ప్రతి సన్నివేశంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ కష్టానికి దక్కిన ప్రతిఫలమే ఈ విజయం అని రామ్ చరణ్‌ను చిరంజీవి ప్రశంసించారు. ఇలాంటి అద్భుతమైన కథను రాసి, అంతే అద్భుతంగా తెరపై ఆవిష్కరించిన దర్శకుడు బుచ్చిబాబుకు ప్రత్యేక అభినందనలు. అలాగే తన తొలి చిత్రాన్నే ఇంత భారీ స్థాయిలో, ఎలాంటి రాజీ లేకుండా నిర్మించిన నిర్మాత వెంకట సతీశ్ కిలారుకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటించిన నా మిత్రుడు, 'కరునాడ చక్రవర్తి' శివరాజ్ కుమార్‌కు, అప్పలసూరి పాత్రలో అద్భుతంగా జీవించిన నా సోదర సమానుడు జగపతిబాబుకు అభినందనలు. అద్భుతమైన పాటలు, హృదయాన్ని కదిలించేలా నేపథ్య సంగీతాన్ని అందించిన ఏఆర్ రెహమాన్‌కు ప్రత్యేక అభినందనలు. ఈ సినిమా విజయంలో భాగమైన జాన్వీ కపూర్ , దివ్యేందుతో పాటు సాంకేతిక నిపుణులందరికీ కంగ్రాట్స్..' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. 'పెద్ది' సాధించిన ఈ ఘన విజయం తెలుగు సినిమాకి గర్వంగా నిలవాలని, మరెన్నో మైలురాళ్లు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.



# శ్రీవారిని దర్శించుకున్న జాన్వీకపూర్



తిరుమల శ్రీవారిని సినీ నటి జాన్వీ కపూర్ దర్శించుకున్నారు. బుధవారం అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు చేరుకున్న జాన్వీ.. గురువారం ఉదయం నటి మహేశ్వరితో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అంతకుముందు తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. జాన్వీ కపూర్, రామ్‌చరణ్ జంటగా నటించిన 'పెద్ది' ఇవాళ విడుదలైన విషయం తెలిసిందే.




## పెద్ది థియేటర్‌లో ఉపాసన హంగామా

తన ఆటలతో అభిమానులకు ఫుల్ ట్రీట్ ఇచ్చాడు రామ్ చరణ్. ఆయన హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' థియేటర్‌లలో సందడి చేస్తోంది. ఈ చిత్రం ప్రీమియర్స్‌లో రామ్ చరణ్ భార్య ఉపాసన ఎంజాయ్ చేశారు. హైదరాబాద్ బాలానగర్‌లో స్పెషల్ స్క్రీనింగ్‌కు వచ్చిన ఉపాసన , అభిమానుల మధ్య సినిమా చూసి వారిలో ఉత్సాహం నింపారు. రామ్ చరణ్ ఎంట్రీ సమయంలో పేపర్‌లు ఎగరేసి జోష్ పెంచారు. ఫ్యాన్స్‌తో పాటు ఆమె కూడా ఉత్సాహంగా అరుస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇక పెద్ది హిట్ టాక్ రావడంతో థియేటర్‌ల వద్ద పండగ వాతావారణం నెలకొంది. రామ్ చరణ్ నటనను ప్రశంసిస్తూ సెలబ్రిటీలు పోస్ట్‌లు పెడుతున్నారు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందంటూ అభినందిస్తున్నారు.




# త్వరలోనే ఇరుముడి థీమ్ సాంగ్ విడుదల

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఇరుముడి' నుంచి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ఒక ప్రత్యేకమైన సాంగ్ అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా అభిమానుల నుంచి వస్తున్న భారీ రిక్వెస్ట్‌లను పరిగణనలోకి తీసుకుని, ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ 'ఇరుముడి' థీమ్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ పాట 'విల్లాది వీరుడు వీర మణికంఠుడు' అనే పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తి గీతంగా ఉండబోతోందని తెలుస్తుంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ఇందులో రవితేజ ఒక ఎమోషనల్ తండ్రి పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కూతురి కోసం ఒక తండ్రి పడే తపన, మద్యపానానికి దూరమై అయ్యప్ప దీక్ష స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో సాగే ఒక ఎమోషనల్ అండ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా కథాంశం ఉండబోతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, బేబీ నక్షత్ర రవితేజ కూతురిగా కీలక పాత్ర పోషిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఆగస్టులో థియేటర్లలోకి రానుంది.



## దురంధర్ సరికొత్త రికార్డులు మూవీ విజయంపై అంబానీ హర్షం

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా జియో స్టూడియోస్ నిర్మించిన 'ధురంధర్' ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం సాధించిన అసాధారణ విజయంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ హర్షం వ్యక్తంచేశారు. జియో స్టూడియోస్ సాధించిన విజయాలను అభినందిస్తూ లేఖ రాశారు. 2024లో 'స్త్రీ 2', 2025లో 'ధురంధర్', 2026లో 'ధురంధర్: ది రివెంజ్' చిత్రాలతో జియో స్టూడియోస్ వరుసగా మూడేళ్లపాటు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలను అందించి ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో జియో స్టూడియోస్ విడుదల చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్స్ 'ధురంధర్', 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ కలెక్షన్లలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణలో సరికొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేశాయి' అని లేఖలో పేర్కొన్నారు.